RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 69 పేజీలు: 08 ఆదివారం 24 ఆగస్టు 2025



## బీఆర్ఎస్ ఫిరాయింపులకు స్పీకర్ నోటీసులు

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పదిమంది ఎంఎల్ఏలకు అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీచేశారు.బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన వ్యవహారంపై తగిన వివరణ ఇవ్వాలని జారీచేసిన నోటీసుల్లో స్పీకర్ అడిగారు. ఇంతకాలం ఫిరాయింపు ఎంఎల్ఏలపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు ? ఫిరాయింపు ఎంఎల్ఏలకు ఎప్పుడు నోటీసులు ఇస్తారనే విషయంలో ఉత్కంఠ నెలకొంది. ఈనేపథ్యంలోనే సుప్రింకోర్టు ఆదేశాల ప్రకారమే ఫిరాయింపులకు స్పీకర్ కార్యాలయం అందరికీ నోటీసులు జారీచేసింది.




## పారిశుధ్య కార్మికులకు కొత్త స్కీంను ప్రారంభించిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను లాంఛనంగా ప్రారంభించారు.ఇప్పటి వరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో కుటుంబీకులకు ఎక్స్-గ్రేషియా రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ప్రమాద మరణానికి రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు ఇచ్చే విధానం అమలులో ఉంది. ఇప్పుడు ఆక్సిస్ బ్యాంక్తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఈ ప్రయోజనాలు మరింత విస్తరించాయి. శాశ్వత ఉద్యోగులకు ఒక రూ. 1 కోటి వరకు ప్రమాద బీమా, పది లక్షల లైఫ్ కవర్ లభించనుంది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇరవై లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లైఫ్ కవర్ సదుపాయం ఉంటుంది. అంతేకాకుండా ప్రమాద మరణం జరిగితే పిల్లల చదువు కోసం గరిష్టంగా రూ. 8 లక్షల వరకు విద్యా సహాయం అందించనుంది.




## మూసీ ప్రక్షాళనపై తగ్గేదే లేదు

ప్రజా గొంతుక డెస్క్ ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరు కావాలనే అడ్డుపడుతుండడం సాధారణమని, మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు అన్నారు. భావి తరాల కోసం మూసీని ప్రక్షాళన చేసి తీరుతామని, ఆ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్గా నిలుపుతామన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో కఠినత్వం వద్దు...

ప్రజా గొంతుక డెస్క్ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని మాల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారుఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే నిర్మించుకోవాలని ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకుండా లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించాలని అన్నారు.




## అమెరికాకు పోస్టల్ సర్వీసులు బంద్

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. అమెరికాకు అన్ని రకాల పోస్టల్ సర్వీసులను నిలిపివేసింది. ఇది తాత్కాలికమే. ఇది ఈ నెల 25వ తేదీ నుంచి అమలులోకి రానుంది. అమెరికా విధించిన 50 శాతం టారిఫ్ అమలులోకి వచ్చేది ఈ నెల 29వ తేదీ నుంచే కావడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఓపెన్ ఏఐ సీఈవోకు కేటీఆర్ ఆహ్వానం



ప్రజా గొంతుక డెస్క్ ఓపెన్ ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్మన్ఇండియాలో తమ మొదటి కార్యాలయాన్నిప్రారంభించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్కు రావాలని ఆహ్వానించారు మాజీ మంత్రి కేటీఆర్.

## ఆదాయం తగ్గి.. అప్పులు పెరిగే..!




ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి..రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు జగన్.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీడీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 24 ఆగస్టు 2025



# శుభకార్యానికి హాజరైన పులిమామిడి నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక  న్యూస్, ఆగస్టు 23: మెదక్ జిల్లా. శివంపేట గ్రామ వాస్తవ్యులు వజ్జ హనుమంతు కవిత దంపతుల కుమార్తె తొట్టెల శుభకార్యానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి  నవీన్ గుప్త. ఈ కార్యక్రమంలో వజ్జ శ్రీనివాస్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు దావూద్, లష్కరి ఆంజనేయులు, ఈసారపు శ్రీనివాస్, కమలయ్య గారి సురేష్, వగ్రే కార్తిక్, వజ్జ ప్రవీణ్, సతీష్, నాగరాజు, నిరంజన్, ప్రవీణ్,మధు తదితరులు పాల్గొన్నారు.



# విష రహిత ఆహారానికి సేంద్రీయ మార్గం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 23: మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన మెము సెంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతు బాలేశ్ దగ్గరకి వెల్లిన మల్లారెడ్డి వ్యవసాయ  యూనివర్సిటీ విద్యార్థులు సి. అనూష, టి. ఐశ్వర్య, వి. అశ్విని, కే. ఐశ్వర్య,ఇ. శ్రావణి, ఎం. అపర్ణ,లతో ఆయన తన అనుభవాలను పంచుకుంటూ రసాయనాలు లేకుండా వ్యవసాయం ఎలా చెయ్యాలి అని మాకు వివరించారు. పంటలకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు ఇంట్లోనే సహజ పద్ధతుల్లో తయారు చేసుకోవడం గురించి చెప్పారు. జీవామృతం, ఘనజీవామృతం, నిమ్మపెట్టినీటి ద్రావణం వంటి సేంద్రియ పద్ధతులను చూపించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలు ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా భూమి సారాన్ని కాపాడతాయని వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే మార్గాలను సూచించారు. మొత్తంగా, బాలేశ్ ని సందర్శించదం ఎంతో ఉపయుక్తం అయ్యింది. సేంద్రియ వ్యవసాయం పట్ల మాకు ఆసక్తి పెరిగింది.



## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు

# కేటాయించాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, చండూర్): స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో సిపిఎం బృందం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కండేయ కాలనీలో సీసీ రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తేరటుపల్లి నుండి షేరిగూడెం, వెల్మకన్నె ఈ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించాలని, చండూరు ప్రధాన రహదారి రోడ్డు నుండి స్కూల్ వరకు మురికి కాల్వ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయే తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారం చేయడంలేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా యూరియా కోసం కావాలని గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని అవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు ఇంట్లోకి ప్రవేశించడం వలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని,గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాసులు, పగిళ్ల శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, కట్ట యాదగిరి, వల్లూరి జంగయ్య, అచ్చిన బీరప్ప, పబ్బు లింగస్వామి, జోగు మల్లయ్య, గిరి బిక్షం, పోలోజు సక్కుబాయి, గిరి సువర్ణ, మాజీ వార్డ్ మెంబర్ వల్లూరి కొండమ్మ, పోలోజు రవీంద్ర చారి, బండ ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం మల్లికార్జున బ్రమరాంబిక

## స్వామి దర్శించుకున్న బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 23: మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ . జ్యోతిర్లింగాలలో ఒకటైనటువంటి శ్రీశైల మల్లికార్జున బ్రమరాంబిక స్వామిని దర్శించుకోవడం జరిగింది. అలాగే శివయ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు మన గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆ మల్లికార్జున స్వామిని దర్శన భాగ్యం చేసుకోవడం జరిగింది. ఈసారి వర్షాలు బాగా పడి చెరువులు బాగా నిండి నాయి కాబట్టి రైతన్న కళ్ళల్లో ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. అలాగే పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ భగవంతున్ని మల్లికార్జున స్వామి భ్రమరాంబిక దేవి అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి జి ఆర్ యువసేన సభ్యులు పాల్గొని మల్లికార్జున బ్రమరాంబిక అమ్మవారి  ఆశీస్సులు పొందడం జరిగింది.




# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సందర్శించిన  అసిస్టెంట్ కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 23 / చుంచుపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ శనివారం రామవరంలో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఇమ్యూనైజేషన్ (టీకాల) కార్యక్రమాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు. చిన్నారులకు టీకాలు వేసే విధానం, దాని ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు వివరించారు. టీకాల వల్ల కలిగే ప్రయోజనాలు, ఏ వయసులో ఏ టీకాలు వేయాలి, మరియు మళ్ళీ ఎప్పుడు రావాలి అనే విషయాలను అసిస్టెంట్ కలెక్టర్ తల్లులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ తేజశ్రీ (చైల్డ్ %ఆ% హెల్త్, ఎన్.సి.డి.-పి.ఓ), డా. మధువర్మ, సి.హెచ్.ఓ. నాగభూషణం, డా. ఇ. రాము, ఎ.డబ్ల్యు.సి. సూపర్వైజర్ పార్వతి, సి.డి.పి.ఓ. పద్మశ్రీ, పబ్లిక్ హెల్త్ మేనేజర్ వి. శ్రీనివాసరావు, కె. రాజేశ్వరి, ఎ.డబ్ల్యు.టి. నాగమణి, ఆశ కార్యకర్తలు భవాని, సుదర్శన్ లు పాల్గొన్నారు.



# కళాబృందంచే  పారిశుద్ధ్య నిర్వహణ  మత్తు పదార్థాల అవగాహన  సదస్సు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 23  ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్  గొల్లపల్లి మండలం, రంగదాముని పల్లి గ్రామాల్లో తెలంగాణ  సాంస్కృతికసారథి జగిత్యాల కళాబృందంచే తమ అట పాటల ద్వారా అవగాహన కలిపించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల  బారిన పడకుండా జాగ్రత్త పడాలని చూచించారు. గ్రామం లో  యువత గంజాయి మరియు డ్రగ్స్ కు బానిసై తమ విలువైన భావిషత్తును నాశనం చేసుకుంటున్నారని. యువత మత్తుకు బానిస కాకుండా సమాజంలో గౌరవంగా బతకాలని. నలుగురికి ఆదర్శంగా నిలవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో. గ్రామపంచాయతీ  కార్యదర్శి స్రవంతి  ఏం ఎల్ హెచ్ పి మౌనిక  ఏ ఎన్ యం చిలకమ్మ లక్ష్మి  ఆశా  రామ , అంగన్వాడీ టీచర్ రమాదేవి   రాజేశ్వరి  మహిళా సంఘాలు, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది  ప్రజా ప్రతినిధులు  పాల్గొన్నారు



# నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 23 : మెదక్ జిల్లా. శివంపేట మండల పరిధిలోని బిఖ్య తండాలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.తిరుపతి రాథోడ్. నూతన గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయడానికి కృషిచేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ కి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని  రెడ్డికి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకాంచి సుదర్శన్ గౌడ్ కి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తకి ప్రత్యేక కృతజ్ఞతలు  బిఖ్య తన గ్రామపంచాయతీ ప్రజలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఖ్యాతాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ రమేష్ నాయక్, విట్టల్, బాల్ సింగ్, రూప్ సింగ్, దన్ సింగ్  తదితరులు పాల్గొన్నారు.

దాసరి మధుమోహన్ రెడ్డి తో కలిసి, పల్లె దవాఖాన ను పరిశీలించిన, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ :సత్తుపల్లి ఆగస్టు 23, ప్రజా గొంతుక న్యూస్:సత్తుపల్లి మండలం. గంగారం గ్రామంలో, పల్లె దవాఖాన ను , ఆర్డబ్ల్యూఎస్పల్లె దవాఖాన ను , ఆర్డబ్ల్యూఎస్ పరిసర ప్రాంతాలను, రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గంగారం గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి తో, పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామం%ఎ% పరిసర ప్రాంతాలను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. యువ నాయకులు గంగారం గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి తో, పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.










# జనసేననియోజకవర్గాల సమావేశంలో శివ కోటి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట  తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులుహైదరాబాద్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో లిఅన్ని నియోజకవర్గాల ముఖ్య నేతలతో పార్టీ ఉపాధ్యక్షులు,టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ "బొంగునూరు మహేందర్ రెడ్డి" విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి కార్యచరణ సూచించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు శివకోటి యాదవ్" అలాగే ఈ సమావేశంలో లితెలంగాణ రాష్ట్ర ఇంచార్జి  %చీ%. శంకర్ గౌడ్ , ప్రచార కార్యదర్శి శ్రీ సాగర్  గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ శ్రీ రాజలింగం , జనరల్ సెక్రటరీ శ్రీ దామోదర్ రెడ్డి  పాల్గొని పార్టీ బలోపేతంపై నియోజకవర్గాల ముఖ్య నేతలకు పలు సూచనలు సలహాలు చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారికి విప్లవ జోహార్లు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం పట్ల మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.నల్గొండ పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గారు నల్గొండ జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.నిబద్ధత గల నాయకునిగా దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,సుధాకర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



## కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన

పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్ ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలనలో, నర్సంపేట నియోజకవర్గ శాస నసభ్యులు దొంతి మాధవరెడ్డి చొరవతో నర్సంపేట పట్టణానికి చెందిన 23, 24, వార్డుల్లో నూతనంగా మంజూరైన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు నేడు అందించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి కుమార్ ఈ కార్యక్రమంలో 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 24వ వార్డు కోల చరణ్ రాజ్ గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వార్డు ఆఫీసర్లు మౌనిక, తరుణ్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాగెల్లి సారంగం గౌడ్, వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జానకమ్మ, సరోజన, మోహన్, బైరగోని రవి, మొగిలిచర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు

## మెగా రక్త దాన శిబిరం ప్రారంభించిన, డాక్టర్





:ఎమ్మెల్యే రాగమయి దయానంద్ సత్తుపల్లి ఆగస్టు 23, ప్రజా గొంతుకు న్యూస్ : సత్తుపల్లి మండలం, జె.వి.ఆర్. డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో, బ్రహ్మ కుమారి సమాజ సంఘసేవ ఆధ్వర్యంలో, విశ్వ బంధుత్వ దినోత్సవ సందర్భంగా మెగా రక్త దాన శిబరంలో పాల్గొని, సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్తదానానికి మించిన దానం మరొకటి లేదు. రక్తదానం, వలన ఆపద లో వున్నా వారి ప్రాణాలు కాపాడటం కోసం ఉపయోగ పడుతుంది.అని అది ఎంతో మంచి ఆలోచన అని దీన్ని ఏర్పాటు చేసిన బృందంనీ మరియు రక్త దానం చేసిన పలువురునీ అభినందించటం జరిగింది.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న

### వారిని పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి



ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట నియోజకవర్గం,మహ్మదాపురం మరియు మంగళవారిపేట గ్రామాలకు చెందిన పలువురు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని హాస్పిటల్ కి వెల్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని,వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

## సాంఘిక సంక్షేమ గురుకులంలో ఆకస్మిక తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం కృష్ణాపురంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల ముదిగొండ నందు ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె కళాశాలలోని తరగతి గదులు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత వైద్య సదుపాయాలు మరియు కామన్ మెనూ గురించి విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తంచేశారు. భోజనశాలను సందర్శించి వండిన ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసి వంట సిబ్బందిని అభినందించారు. వంట పాత్రల శుభ్రత ఆహార పదార్థాల వద్దన కిచన్ పరిశుభ్రత విషయంలో పలుసూచనలు చేశారు.స్టోర్ రూమ్ లోని ఆహార పదార్థాలు పరిశీలించారు. ముఖ్యంగా ప్యాకింగ్ పై ఎక్స్పైరి డేట్ ను చూసి సంతృప్తి వ్యక్తంచేశారు.కూరగాయలు పప్పులు నిల్వకు ప్రత్యేకంగా తయారు చేయించిన స్టాక్ డ్రమ్ములను చూసి అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులుకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విషయంలో సిబ్బంది పూర్తి అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం గురుకులాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక సదుపాయాలు కల్పిస్తుందాని వాటిని పూర్తిగా విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ సాందర్భంగా ప్రిన్సిపాల్ సైదులు గురుకులంలోని విద్యార్థులకు కావలసిన సదుపాయాలపై విన్నవించారు. ముఖ్యంగా ఆర్ఓ ప్లాంట్ కావాలని కోరారు.అదేవిధంగా విద్యార్థులు నేల మీద పడుకోవడం వల్ల చలికాలంలో మరియు వర్షాకాలంలో అసౌకర్యానికి లోనవుతున్నారని పల్చని పరుపులు మరియు విద్యార్థులు పెట్టెలు పెట్టుకోడానికి వ్యక్తిగత రాక్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. వీటితోపాటుగా విద్యార్థులకు బెంచీలు వేసే సరిపడా స్థలం లేనందున రాసుకోవడానికి వీలయిన వ్యక్తిగతంగా కుర్చీలు (రీడింగ్ ఛైర్స్)ఇస్తే బాగుంటుంది ప్రిన్సిపాల్ తాసిల్దారు దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన తహసీల్దార్ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇనాల సైదులు మెస్ ఇంచార్జ్ రజినీకాంత్ శ్యామ్సన్ సీనియర్ అధ్యాపకులు టి రాములు బొక్క నాగేశ్వరరావు పాఠశాల/ కళాశాల అధ్యాపకులు వంట సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








## గోశాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర:



సత్తుపల్లి ఆగస్టు 23, ప్రజా గొంతుక న్యూస్ :టేకులపల్లి వెంకటేశ్వర గోశాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. టేకులపల్లి గ్రామంలోని వెంకటేశ్వర గోశాలలో రాబోయే వినాయక చవితి వేడుకల దృష్ట్యా, గోశాల నిర్వాహకులు శ్రీనివాస్ ఆచార్యులు. ఆధ్వర్యంలో,గోమయంతో తయారుచేసిన పర్యావరణహిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సండ్ర వెంకట వీరయ్య పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల విలువల కోసం ఇలాంటి కార్యక్రమాలు అత్యంత అవసరమని, గోశాల నిర్వహణలో తనదైన ప్రత్యేకతతో ముందుండే శ్రీనివాస్ ఆచార్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





## విద్యార్థులకు టై బెల్ట్ గుర్తింపు కార్డులను పంపిణీ

ప్రజా గొంతుకు న్యూస్ దుగ్గొండి థౌసండ్ పిల్లర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్ట్ గుర్తింపు కార్డులను ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్ సౌజన్యంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 1000 పిల్లర్స్ లైన్ క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి గ్రామస్తులు ముందుకు రావాలన్నారు రాబోయే రోజులలో ప్రభుత్వ విద్యాలయాలలో చదువుకున్న వారికే ఉన్నత విద్యాభ్యాసం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు నిబద్ధత గల ఉపాధ్యాయులు చక్కని విద్యా బోధన చేస్తున్నారని అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత నిరుపేద విద్యార్థులు తో పాఠశాలల్లో చదువుకోవడానికి వస్తారని వారికి సహాయ సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తాము కృషి చేస్తామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్ కుమార్ , రాజగోపాల్, జోనల్ చైర్మన్ చొప్పరి సోమయ్య, మాజీ సర్పంచ్ పెండ్యాల మమతా రాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఓరుగంటి కవిత తిరుపతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయురాలు వీణ జ్యోతి, పెండ్యాల రాము మడతలపాటి కుమార్, రుదీర్, జటబోయిన రాజు, గుండెబోయిన కాజీ యాదవ్, పుట్టపాక భాస్కర్, తదితరులు పాల్గొన్నారు







## వినాయక మండపాల ఏర్పాటు పై పలు సూచనలు చేసిన రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వినాయక చవితి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో మధిర మండలంలో వినాయక మండపాల ఏర్పాటు పై పోలీసులు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి స్పష్టం చేశారు. మండపాల ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసు శాఖ విద్యుత్ శాఖ స్థలదాత నుండి అనుమతులు పొందాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు.. అనుమతులు పొందకుండానే మండపాలను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డీజే వినియోగంపై పూర్తిగా నిషేధంవేడుకల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్లకు అనుమతి లేదని పోలీసులు స్పష్టంచేశారు.శృతి మించి శబ్దం చేయడం రాత్రివేళల్లో సౌండ్ సిస్టమ్ వినియోగించడం రహదారులు దిగ్బంధం చేయడం అనధికారిక విద్యుత్ కనెక్షన్లు వాడడం వంటి చర్యలు చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.కమిటీల బాధ్యతలువినాయక మండప ప్రాంగణంలో అనుమతి పత్రాలను స్పష్టంగా ప్రదర్శించాలి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ పాటించాలని సూచించారు.



## బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిత్ర బృందం

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట ఖానాపూర్ మండలం అశోక్ నగరు గ్రామానికి చెందిన ఎల్ది సారయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. 2001-2002 బ్యాచ్ చెందిన తనతోటి బాల్యంలో చదువుకున్న మిత్రులు మృతుని కుటంబానికి తమకు తోచిన విదంగా 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. 2001-2002 బ్యాచ్ చెందిన మిత్రులు అందరు ఎవరి కుటుంబంలో అయినా శుభ అశుభ కార్యక్రమం ఏమి జరిగిన అందరు తమకు తోచిన విదంగా ప్రతి కుటుంబానికి తమ బాధ్యతగా 10000 రూపాయలు అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నారు. ఇట్టి కార్యక్రమం లో ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు కూటుంబ సభ్యులు తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బుర్ర రమేష్, బసనబోయిన సోమన్న, చిలుకల కుమార్, సుంకరబోయిన మల్లేష్, గోవింద్ రాంబాబు, బొడ్డుపెల్లి రవి మరియు మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 24 ఆగస్టు 2025



## శ్రీ శ్రీ శ్రీ.ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి, విరాళం అందించిన, శీలపురెడ్డి, హరికృష్ణరెడ్డి :సత్తుపల్లి

ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ : శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శీలపురెడ్డి వితరణ.సత్తుపల్లి, మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్నశ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నారాయణపురం గ్రామ వాస్తవ్యులు శీలపు రెడ్డి హరిక్రిష్ణ రెడ్డి, రూ.33,333/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆలయ నిర్మాణంలో మరింత సహకరిస్తానని హరికృష్ణ రెడ్డి. తెలపడంతో కమిటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ట ఆంజనేయ స్వామి నిర్వాహకులు మల్లూరు అంకామ రాజు, పాకలపాటి శ్రీను, కమిటీ నిర్వాహకులు మేక చెన్నారెడ్డి, చల్లా రవీంద్ర రెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం, పెంద్ర వెంకటేశ్వర రావు, బోగ శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరి ప్రసాద్ రెడ్డి, సుంకర వాసు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన రుద్రప్రతాప్





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పార్టీ అనుసరించాల్సిన ఇది విధానాలపై సంస్థాగతంగా పార్టీ బలోపేతం గురించి నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పక్కా గృహాలు అనర్హులను అర్హులుగా ప్రకటిస్తున్నారని నిజమైనటువంటి లబ్ధిదారులు అనేకమంది ఇండ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని ప్రజాస్వామ్యంలో ప్రజాధనంతో నిర్వర్తించే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించాలి కానీ ఆర్థికంగా ఉన్నత వర్గాలకు కాదని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కిందని రైతుబంధు 15000 ఇస్తామని 12000 కుదించి మాట తప్పడం 2 లక్షల రుణమాఫీ సంపూర్ణంగా చేయకపోవడం కవులు రైతులకు ఆర్థిక సహాయం ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 వివాహానికి తులం బంగారం ప్రతి ఇంటిలో స్త్రీకి నెలకు 2500 హామీలన్నీ నెరవేర్చడం లేదని గద్దెనెక్కేవరకు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి తార్కానంగా అభివర్ణించారు పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు గడుస్తున్న పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన 15 ఫైనాన్స్ నిధులు ఆగిపోయాయని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సీజనల్ వ్యాధులతో జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను వివరిస్తూ బోనకల్ మండల తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ బోనకల్ మండల బిజెపి అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక దళిత మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ బిజెపి సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువమోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరుశురాం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాం కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు దొంతిబోయిన సురేష్ మండల నాయకులు మరీదు రామారావు ప్రవీణ్ బెజవాడ నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫ్యామిలీ మెమోరీస్ ఫోటో ఫ్రేమ్స్ షాపును ప్రారంభించిన చంటి శ్రీను ఉప్పల్

ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ బస్టాండ్ వెనకాల భాగంలో ఫ్యామిలీ మెమోరీస్ ఫోటో ఫ్రేమ్ ను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంటి శీను ప్రారంభించారు. అనంతరం చంటి శీను మాట్లాడుతూ ఫ్యామిలీ మెమోరీస్ ఫోటో ఫ్రేమ్స్ మంచి ఉన్నతిలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అలాగే ఉప్పల దయాకర్ షాప్ యజమాని రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అన్నారు. అనంతరం ఫ్యామిలీ మెమోరీస్ ఫోటో ఫ్రేమ్స్ ప్రొప్రేటర్ రాజు మాట్లాడుతూ మీరు మీకు ఎలాంటి ఫోటో అయినా పది నిమిషాల్లో ఫోటో ఫ్రేమ్ చేసి ఇవ్వబడునని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మంచిరిల్ల శ్రీనివాస్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## నర్సంపేటలో పడకేసిన పారిశుధ్యం బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట పట్టణంలో అస్తవ్యస్తంగా మారినటువంటి డ్రైనేజీ వ్యవస్థ మరియు పారిశుధ్య పనులు వెంటనే పూర్తి చేయాలి - బిజీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్ కి నర్సంపేట పట్టణంలోని పలు వార్డులో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, నర్సంపేట పట్టణంలో పలు వార్డులలో మిషన్ భగీరథ ద్వారా చేసినటువంటి సగం సగం పనుల ద్వారా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది, అభివృద్ధి పేరుతో డ్రైనేజీ వ్యవస్థ మంచిగా ఉన్న దగ్గరనే దానిని కూలగొట్టి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేయడం జరిగింది కానీ కొన్ని ముఖ్యమైన కూడలి లో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ లోని నీళ్లు చెత్తాచెదారం మొత్తం కూడా రోడ్డు పైకి రావడం జరుగుతుంది,దీని ద్వారా అక్కడ ఉండే ప్రజలకు మరియు బాటసారులకు చాలా ఇబ్బంది కరంగా మారుతున్నాయి, అలాంటి ప్రాంతాలలో వెంటనే డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని, ఈ వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున పట్టణంలోని చాలా ప్రాంతాలలో పారిశుధ్య పనులు మొత్తం అస్తవ్యస్తంగా మారడం జరిగింది, అందుకుగాను కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పారిశుధ్య పనులు సక్రమంగా చేయించి, మురికి కాలువలను శుభ్రంగా ఉంచి బ్లీచింగ్ చేయడం వలన చాలామంది ప్రజలు సీజనల్ వ్యాధులనుండి కాపాడవచ్చని విజ్ఞప్తి చేశారు,సమస్యలు ఉన్న ప్రాంత వివరాలు1, చింతల నరేందర్ గారి ఇంటిదగ్గర( పాత 21వ %ఖుతీం)%2, గాంధీ విగ్రహానికి పక్కన (పాత 21 వ %ఖుతీం)%3,సర్వాపురం సతీష్ కిరాణం పక్కన ( పాత 4వ %ఖుతీం)%4, అంబేద్కర్ సెంటర్ నుండి అరవింద థియేటర్ వరకు ( పాత 14వ %ఖుతీం)5, ఎవం ఎమెన్% పక్కన గల్లీ ( పాత 15 వ %ఖుతీం)%6,అమరావతి గల్లీ మూల మీద (పాత 22 వ %ఖుతీం)%7,యూనియన్ బ్యాంకు ( పాత ఆంధ్ర బ్యాంకు ) (19 వ %ఖుతీం )%8,పోలీస్ స్టేషన్ పక్కన గల్లీ ( పాత 21%ఖు ఖుతీం )%9,కోలా మహేందర్ ఇంటి పక్కన ట్రాన్స్ఫార్మర్ దగ్గర ( పాత 23వ %ఖుతీం )%10, పాకాల రోడ్డు లీల హాస్పిటల్ నుండి సమ్మారావు బిల్డింగ్ వరకు ఉన్న డ్రైనేజీ చిన్నపాటి వర్షానికి చెరువుల తలపిస్తుంది(పాత 15వ %ఖుతీం)%11, 13వ వార్డులోని గోల్డ్ స్మిత్ గల్లీ నుండి బూస సంపత్ ఇంటి వరకు డ్రైనేజీ మొత్తం రోడ్డుపై పారుతుంది( పాత 13వ %ఖుతీం )%నర్సంపేట పట్టణంలో దోమల బెడదా తగ్గడానికి స్ప్రే పిచికారి చేయించి మురికి కాలువలను రెండు రోజులకు ఒకసారి శుభ్రంగా ఉండే విధంగా చూసి మరియు రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకునిప్రతి వాడలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి నర్సంపేట పట్టణ ప్రజల యొక్క ఆరోగ్యాలను సీజనల్ వ్యాధుల నుండి గట్టెక్కించవలసిందిగా భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ శాఖ తరఫున మున్సిపల్ కమిషనర్ గారిని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్ప దయాకర్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు బాల్నే జగన్, మల్యాల సాంబమూర్తి నర్సంపేట పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలియజేసిన కాంగ్రెస్ కమిటీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఐ దిగ్గజ నేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా సంతాపం తెలియజేశారు.రెండుసార్లు పార్లమెంట్కు ఎన్నికైన ఆయన ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేసి దశాబ్దాలపాటు సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నీతి నిజాయితీ త్యాగస్ఫూర్తి అందరికీ ఆదర్శమని పేదలు కార్మికులు రైతుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడి నిరాడంబరంగా జీవించారని గుర్తుచేశారు. సిపిఐలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమానికే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని పేర్కొంటూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తాం



బి సి సెల్ అధ్యక్షుడు కాస గంగాధర్ గొల్లపల్లి మండలం ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం నేడు తిర్మలాపురం గ్రామం కు చెందిన లబ్ది దారులు తుల సునీత కు ప్రొస్టింగ్ కాపీలను అందజేసి వారి నూతన గృహ నిర్మాణానికి ముగ్గు పోసి ఇంటి నిర్మాణం ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షుడు కాస గంగాధర్ ఇందిరమ్మ ఇల్లు తమకి రావడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేసి రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో గాదె అంజనేయులు దాసండ్ల పోచమల్లయ్య ఉస్కెమల్ల వెంకటరెడ్డి వెంగల్దాస్ చంద్రయ్య ఆకుల రజనీకాంత్ రాసూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



ఉప్పల్ నియోజక వర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ నందు ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో బాబా నగర్ చౌరస్తాలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని లైన్స్ క్లబ్ నేత్ర అధికారి దేవదాస్ ఆధ్వర్యంలో పలు కాలనీలోని వాసులకు 90 మంది కంటి పరీక్షలు నిర్వహించగా అందులో పది మంది కంటి ఆపరేషన్ చేసుకోవాలని నిర్ధారించడం జరిగినది. అనంతరం వాళ్ళ ఎమ్మెస్ రెడ్డి ఐ హాస్పిటల్ నందు కంటి పరీక్ష చేసుకోవడానికి పంపించడం జరిగినది. అనంతరం నేత్రాధికారి దేవదాస్ మాట్లాడుతూ ఈ ఉచిత కంటి శిబిరాన్ని రేపు కూడా నిర్వహించడం జరుగుతుంది కావున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోనీ మీ కంటి సమస్యల నుండి విముక్తి కాగలరని అన్నారు.

# నార్సింగ్ మండలం పీ హెచ్ సీ ని తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 23) మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు.



మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు,ఆసుపత్రి నిర్వహణపై.వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని క్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్య చికిత్సలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వారి నుంచి అతి భారీ వర్షాలు పడటం జరిగినదని మూడు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినవని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటివ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువకుండ తొలగిస్తున్నారని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించిప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనిదోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ ప్రజలకు హితవు పలికారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగుల సమ్మె

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, ఆగస్టు 23:చిన్నంబావి మండల కేంద్రంలోని టీపియుఎస్ చిన్నంబావి మండల అధ్యక్షుడు అనుకలి శివ రాముడు, ఆధ్వర్యంలో చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు ఉద్యోగుల కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చిన్నంబావి మండల తాసిల్దార్ కార్యాలయంలో మండల ఉపాధ్యాయ సంఘాలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు అన్యాయంగా అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయస్) డిమాండ్ చేస్తోంది. టీపీయస్ నాయకులు మాట్లాడుతూ, “2004 ఆగస్టు 23న వెలువడిన చీకటి జీవో నం. 28 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులోకి వచ్చిన కొత్త పెన్షన్ విధానం ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల తీవ్ర అన్యాయం 2023 డిసెంబర్ ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజులలోపే సీపీస్ రద్దు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో జి. రాజవర్ధన్, ఆర్ ఐ రాజవర్ధన్,కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీయస్ జిల్లా కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, శ్రీలక్ష్మి, శైలజా, సీనియర్ సభ్యులు శ్రీనివాసమూర్తి, మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు, శివలీల, షబానా, వనిత, గాయత్రి, సాయికుమారి, నరేందర్, రాఘవేంద్ర, మధు, రవి, సంజీవ్, రాజు, గణేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








# వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాల

## నందు ఘనంగా నో బ్యాక్ డే కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాల నందు “నో బ్యాగ్ డే” కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించి తదుపరి మట్టి బొమ్మలతో విగ్రహాలు తయారు చేయడం ఆకులతో వినాయకుడు మరియు వివిధ రకాల బొమ్మలను తయారు చేయడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజనంలో బిర్యాని, ఆలూ కుర్మా వడ్డించడం జరిగింది. భోజన విరామం తర్వాత డ్రాయింగ్ కాంపిటీషన్ సాంగ్స్ కాంపిటీషన్ డాన్స్ కాంపిటీషన్ మరియు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి పిల్లలకి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆసాంతం గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ఉపాధ్యాయులు జగన్నాథం శ్రీను స్నేహిత విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల మిడ్డే మీల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ మోసల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- జిల్లా ఎస్పీడి. వి. శ్రీనివాస రావు ఐపిఎస్




ప్రజా గొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు 23) మెదక్ జిల్లాలో ఈ మధ్య జరిగిన సైబర్ నేరలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అవగాహనా కలపించాలానే ఉదేశ్యంతో జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇంపర్సొనేషన్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, వంటి ముఖ్యమైన కేసుల గురించి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

కేస్–1 తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు వివరాలు తెలుపుతూ బాధితుడు ఇన్స్టాగ్రామ్ లో ఒక ప్రకటన చూసి ఆ ప్రకటనకు ఆ వ్యక్తి తన ఆసక్తి కనబరుస్తూ మెసేజ్ పంపేను, వెంటనే అతడిని వాట్సాప్ గ్రూప్లో చేర్చారు. తరవాత మోసగాళ్లు ఒక లింక్ పంపి %షుషు.ఎశీఎఝజూఋుసుఅఅస్త్ర.ఎశీఎ% అనే నకిలీ ప్లాట్ఫామ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ప్రలోభపెట్టారు.మొదట్లో, అతనికి లాభాలు చూపించి, బాధితుడికి నమ్మకం కలిగించెందుకు మొదట ?15,000 విత్డ్రా చేసుకోవడానికి అనుమతించారు. ఈ నకిలీ ప్లాట్ ఫామ్ నిజమైనదని నమ్మి, అతను దాదాపు ?25 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తరువాత, అతను పెట్టిన పెట్టుబడిని వెనకి తీసుకోవడానికి ప్రయత్నించాడు. ఆ డబ్బులు రాలేదు, ఆ డబ్బులు కావాలంటే మోసగాళ్ళు అదనంగా ?15 లక్షలు రూపాయలను పెట్టుబడి పెట్టాలని డిమాండ్ చేశారు. అతను మోసపోయానని గ్రహించి 1930 కి కాల్ చేసి తన పిర్యాదును నమోదు చేసాడు

కేస్ –2

లోన్ ఫ్రాడ్ యొక్క వివరాలు వెల్లడిస్తూ శంకరంపేట్–ఆ కు చెందన వ్యక్తి కి ఒక గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ వచ్చింది. మోసగాడు మాట్లాడుతూ నేను ధని/ ముద్ర లోన్ ఎక్సక్యూటివ్ ను అని పరిచయం చేసుకొని మీకు 2లక్షల లోన్ సాంక్షన్ అయిందని చెప్పాడు. మీకు లోన్ సాంక్షన్ కావాలంటే డాక్యుమెంట్ చార్జెస్ 5000 రూపాయలు కట్టాలి అని చెప్పాడు.బాధితుడు 5000రూపాయలు కట్టిన తరవాత అతనికి నమ్మించే విదంగా అతని పేరు మీద బాండ్ పేపర్ను పంపించేను.తరవాత ఈ కేవైసీ అప్డేట్ లేదు అది మీరు చేసుకుంటారా లేక మేము చేయాలా అని అడిగెను.దానికి 20,000 అవుతాయాన్ని చెప్పేను. అతనిని నమ్మించే విధంగా మీ యొక్క కేవైసీ డీటెయిల్స్ అప్డేట్ లేవు అని కనిపించే ఒక ఇమేజ్ ను పంపించేను, అతను అది నమ్మి మీరే చేయండి సార్ అని చేపి 20,000 రూపాయలను పంపేను. తరవాత %=దీ×% అప్రూవల్ చార్జెస్ 24,000 రూపాయలు అవుతాయి అని చెప్పేను. ఈ చార్జెస్ కూడా మీ అకౌంట్ లో యాడ్ అవుతుందని చేపి నమ్మించాడు.వెంటనే 24,000 చెలించిన తరవాత అతనికి నమ్మించే విధంగా 2,24,000 రూపాయల చెక్కు యొక్క ఫోటో ను పంపించేను.సిబిల్ స్కోర్ తక్కువగా ఉంది 3 %జువీ×% లు ముందు గానే పే చేయాలని చెప్పేను. అది నమ్మి 18000 రూపాయలను పంపెను.ఇన్సూరెన్స్ చార్జెస్ మరియు %+టూ% చార్జెస్ అని చేపి మరి కొంత డబ్బును కటించేను. ఈ విధంగా నమ్మించి మొత్తం 27,0000 రూపాయలను పంపిన తరవాత కూడా ఇంకా ఏదో ఒక కారణం చెప్తూ డబ్బులు అడుగసాగారు, బాధితుడు మోసపోయానని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన పిర్యాదును నమోదు చేసెను.

కేస్ –3

శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక కేసు వివరాలు వెల్లడిస్తూ తన స్నేహితుడి వాట్సాప్ నుండి నేను హాస్పటల్ లో ఉన్న నాకు ఎమర్జెన్సీ గా కొంచెం డబ్బులు కావాలి అని మెసేజ్ వచ్చింది. హాస్పటల్ అని చెప్పే సరికి అది నమ్మి, సరే డబ్బులు పంపిస్తా అని చెప్పేను. నా బ్యాంకు అకౌంట్ పనిచేయడం లేదు ఇక్కడ ఒక వ్యక్తి ఉన్నాడు అతని నెంబర్ కు పంపు అని చేపెను అది నమ్మి 40,000 రూపాయలను ఆ నెంబర్ కు వేసెను.ఫోన్ చేసి అడిగే సరికి నేను డబ్బులు అడగలేదని నా మొబైల్ వాట్సాప్ లో %ఖజూని% ఫైల్ డౌన్లోడ్ చేసుకోవడం వలన యాక్ అయిందిని చెప్పెను వెంటనే మోసపోయామని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసేను.మీకు ఎవరైనా డబ్బులు పంపించామని మెసేజ్ ద్వారా అడిగినట్లుయితే ఫోన్ చేసి అడిగి తెలుసుకొని మాత్రమే పంపించాలి.ఎవరైనా అనుమానాస్పద కాల్స్ చేస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలి. ప్రజల భద్రత కోసం సైబర్ క్రైమ్ విభాగం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి అని జిల్లా ఎస్పీ తెలిపారు.



# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు23) సూర్యాపేట : అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు.జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద శనివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ –6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానాలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ లు కలకోట లక్ష్మయ్య,జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్, ట్రెజరర్ మైలవరపు సతీష్, బెజగం విశ్వనాథ్ ,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, చింత వెంకన్న, కందిబండ సూరయ్య, తల్లాడ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న కరెంట్ వైర్లకు చర్యలు వెంటనేచేపట్టాలి ..తుంగతుర్తి రవి

## మేడిపల్లి మండలం

ప్రజా గొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ ఈస్ట్ లక్ష్మినగర్ కాలనీలో కరెంట్ వైర్లు ప్రమాదకరంగా కిందకి వాలిపోవడంతో పాటు పలు సమస్యలు నివాసితులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. స్థానికులు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవికి తెలియజేయగా, ఆయన వెంటనే స్థలాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులను పిలిపించి ప్రజలకు రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు కలగకుండా పనులు పూర్తి చేయాలని,అలాగే పెండింగ్ లో ఉన్న రోడ్ల గురించి మాట్లాడి త్వరలో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఏఈ సత్యనారాయణ రెడ్డి,అజయ్ రెడ్డి,సంబంధిత అధికారులు స్థానిక కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మండల స్థాయి స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం

ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో మండల స్వర్ణకార సంఘం భవనములో శనివారం రోజు మండల స్థాయి స్వర్ణకార సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జగిత్యాల జిల్లా స్వర్ణకార అధ్యక్షుడు మూగల మారుతి ఆధ్వర్యంలో మండల స్థాయి స్వర్ణకార ఎన్నికల నిర్వహకులుగా తొగిటి లక్ష్మీనారాయణ, కొమురవెల్లి రాజేందర్ లు కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల స్థాయి స్వర్ణకార అధ్యక్షునిగా మూగల సంజీవ చారి, ప్రధాన కార్యదర్శిగా తొగిటి గోపి ఉపాధ్యక్షులుగా సాగర్, చారి, కోశాధికారిగా పోలాస సింహాచారి, సంఘ ముఖ్య సలహాదారులుగా గన్నవరం గంగాధర్, బెజ్జారపు ప్రసాద్, దురిశెట్టి వెంకటరాజం, తోగిటి సత్తయ్య,సహాయకార్యదర్శులుగా సత్యం, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ లుగా కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, విక్రమ్, రమణయ్య, రవీందర్, శ్రీనివాస్, సుకుమార్ సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, జిల్లా స్థాయి స్వర్ణకార బాధ్యులు, పట్టణ స్వర్ణకారులు పాల్గొన్నారు.





# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ఆగస్టు 23 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ 125 – గాజులరామారం డివిజన్ ఒక్షిత్ హిల్వ్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేయని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఓక్షిత హిల్ వ్యూ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే మంజీర నీటి సరఫరాతో పాటు సిసి రోడ్డు పనులను చేపట్టి పూర్తి చేశామని రానున్న రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కృష్ణ గౌడ్, సలహాదారులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగరాజు, అరుణకుమారి, ప్రధాన కార్యదర్శి టీవీఎన్.కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కె. శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కెవి. విజయ్ కుమార్,ఐటీ వింగ్ కృష్ణ సాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సురేందర్, కమలాకర్ రెడ్డి, స్మృతి రంజాన్, చంద్రమోహన్, షేక్ ఖలీల్, ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 24 ఆగస్టు 2025



## ప్రాణాన్ని మరింత శక్తిమయం చేసే ప్రక్రియ శంభో క్రియ

సూర్యాపేట శంభో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు23) సూర్యాపేట : ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రాణాన్ని మరింత శక్తివంతంగా చేసే ప్రక్రియ శంభో క్రియ అని సూర్యాపేట శంభో లైఫ్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద శంభో లైఫ్ ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకర్ విలాస్ సెంటర్ సమీపంలోని శంభో ప్రాణ శుద్ధి కేంద్రంలో ప్రతి రోజు ఉచితంగా శంభో క్రియ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా అనారోగ్య సమస్యలు, రుగ్మతలతో పాటు ఒత్తిడిని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు శంభో క్రియ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగా సాధనను భాగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాధకులు మాశెట్టి భాస్కర్ కవిత, దారం శ్రీనివాస్ రోజా, కొణతం కల్పన విజయ్ రెడ్డి, రుద్రంగి కుటుంబరావు, గుండా హరినాథ్, కొండ్లే రంగయ్య, దేవరశెట్టి అన్వేష్, గోనె విజయమ్మ, బంటు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో దగ్గర ధర్నా

కుత్బుల్లాపూర్ ఆగస్టు 23 ( ప్రజా గొంతుక )కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ మండలం దిల్ ఖుషి నగర్ లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల బస్ డిపో ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా వస్తున్న ఆర్టీసీ బస్సు సీసీ రోడ్ల పనుల నిర్మాణం నెపంతో ఆర్టీసీ బస్సు సౌకర్యాలను నిలిపివేశారని సిసి రోడ్లు పూర్తయి సంవత్సర కాలం అవుతున్నందున ఆర్టీసీ బస్సు పునరుద్ధరించడంలో జీడిమెట్ల బస్ డిపో వైఫల్యం ఉందని జీడిమెట్ల బస్ డిపో వెంటనే స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దిల్కుష్ నగర్ ప్రజానికాన్ని అందర్నీ పోగుచేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. గతంలో కూడా పోరాటం చేసి బస్సు సౌకర్యం కల్పించుకున్నామని, మరో పోరాటం చేసిన దిల్కుష్ నగర్ కి బస్సు వచ్చే వరకు సిపిఎం పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, మాధవి లత, నూర్జాన్, స్వాతి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## బల్మూర్ తహశీల్దార్‌కు సిపిఎస్ రద్దు కోరుతూఉపాధ్యాయసంఘం వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని బల్మూర్ మండల ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ "ఉపాధ్యాయులు, ఉద్యోగుల భవిష్యత్ భద్రతను దెబ్బతీస్తున్న సిపిఎస్ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) తెలంగాణలోని అన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము" అని తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ "పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు, అది దయ చూపించే విషయం కాదు. సిపిఎస్ వల్ల వేలాది మంది భవిష్యత్తు అస్థిరంగా మారింది. ఈ సమస్యను ప్రభుత్వం గంభీరంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెంట్యా నాయక్, కవిత, అనురాధ, నానకమ్మ, శ్రీనిర్మల, కుమార్, లోకేశ్, వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.

అప్పుడు లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు.

## "బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి."

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:23:: మద్దూరు న్యూస్::గత రెండు నెలల నుండి రైతన్నలు యూరియా లేక ఎం చెయ్యాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారు, వారి బాధ పట్టించుకోరా, అని మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారు మాట్లాడుతూ, మన తెలంగాణలో మళ్ళీ రైతన్నలకు యూరియా కష్టాలు మొదలయ్యాయనీ, గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పదేళ్లు పరిపాలించిన సమయాన లేని యూరియా కొరత ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందంటు, కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రహిత్య కారణంతో రైతన్నలు ఇబ్బంది పడుతున్నారన్నారని అన్నారు,




మరి రైతులు యూరియా కోసం పడుతున్న బాధలు మీ కంటికి కనిపించడం లేదా, అని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నప్పటికీ కేంద్రం నుండి ఎటువంటి స్పందన లేదని, తప్పు రాష్ట్ర ప్రభుత్వానిదా లేదా కేంద్ర ప్రభుత్వానిదా అని అంటూ, రెండు కేంద్ర పార్టీలు అదే రెండు పార్టీలకు సంబంధించిన 16 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా రాష్ట్రంలో ఉన్న రైతులను పట్టించుకోవడంలేదని రవీందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొద్దు నిద్ర విడిచి, రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.



## స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించిన షైన్ హై స్కూల్...

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎలక్షన్స్ ని నాలుగవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నిర్వహించారు.పిల్లలు వివిధ కేటగిరీస్ కు నామినేషన్స్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ ఈ ఎలక్షన్స్ వల్ల పిల్లల్లో ఎలక్షన్స్ మీద అవగాహన పెరుగుతుందని వాళ్లకు సొసైటీ పట్ల భాద్యతలు తెలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోతున్న వీధి కుక్కలు పట్టించు కోవాలన్న ప్రజలు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 22 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా పలు గ్రామాలల్లో వీధి కుక్కల బెడద రోజు రోజుకు అధికంగా పెరుగు తిన్నాయని పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో తిరిగే వారిపై కుక్కలు గుంపుగా దాడి చేస్తున్నాయని,వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ బాధితులు పెరుగుతున్నారనీ బైక్ పైన ఏదో పనిపై వెళు న్నప్పుడుఒక్కసారిగా అరుస్తూ కుక్కలు వెంట పడుతుంటాయి.అందులో రాత్రిపూట బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు కుక్కలు వెంబడిస్తుంటాయి.





ఇలాంటిపరిస్థితిలో బైక్ మరింత వేగంగా నడిపి ప్రమాదాలకుగురైన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి. చికెన్, మటన్ దుకాణాల వద్ద వీటి బెడద అధికంగా ఉంటయని క్షణక్షణం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరుగుతున్నామనిఇప్పటికే జిల్లాలో చాలామంది కుక్కకాటుకు గురయ్యారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలయజేశారు ముఖ్యంగా పిల్లలపై తరచుగా దాడులు చేస్తునయని ఇకనైనా అధికారులు పట్టించుకోవలని ప్రజలు తెలయజేస్తున్నారు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సురవరంకు నివాళులుబూర వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ పట్టణ కమిటీ




ఆధ్వర్యంలో ధర్మభిక్షం భవన్, సీపీఐ కార్యాలయం లో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, దోరేపల్లి శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు 1942 మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా అనంతరం కాలంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పట్టణ కమిటీ తరపున తెలియజేస్తున్నామన్నారు.ఈ నివాళి కార్యక్రమంలో సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు అనంతుల మల్లేశ్వరి, చామల అశోక్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ దేగల జనార్ధన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, నీలా శ్రీనివాస్, ఎస్.కె పాషా, బూర సైదులు, దేశ గాని హేమలత, వాడపల్లి వెంకన్న, రెడీమల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## చాయ్ అంటే రబ్బన్, రబ్బన్ అంటే బొగ్గుల పొయ్యి చాయ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం పొత్కపల్లి గ్రామం లోని రబ్బన్ టీ షాప్ ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. గ్రామంలోనే కాదు, పరిసర ప్రాంతాల్లో కూడా ఈ చాయ్ రుచి అందరిని ఆకట్టుకుంటోంది.యజమాని రబ్బన్ మాట్లాడుతూ,, దాదాపు 40 ఏళ్లుగా బొగ్గుల పొయ్యిపైనే చాయ్ అమ్ముతూ నా కుటుంబాన్ని పోషిస్తున్నాను. పొయ్యిపై చుక్క నీరు కూడా పడనీయకుండా జాగ్రత్తగా




చాయ్ చేస్తాను. అందుకే నా టీకి ప్రత్యేక రుచి వస్తుంది. ఇది తాగేందుకు ప్రజలు ఎగబడి వస్తారు అని తెలిపారు.రూ.10కే అద్భుతమైన చాయ్ప్రస్తుత కాలంలో టీ ధరలు పెరిగినప్పటికీ, రబ్బన్ మాత్రం రూ.10కే చాయ్ అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతున్నాడు. రుచికి మోజుపడి ప్రతిరోజూ కస్టమర్లు ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారు. జీవనాధారం చాయ్ రబ్బన్ మాట్లాడుతూ,, ఈ వృత్తి ద్వారా మా ఇంటికి జీవనాధారం లభిస్తోంది. కస్టమర్లు సంతోషంగా మా చాయ్ తాగి ప్రశంసించడం నా గర్వకారణం. ఇదే నాకు నిజమైన బలం అని అన్నారు.ప్రజల అభిప్రాయంస్థానికులు మాట్లాడుతూ,, బొగ్గుల పొయ్యిపై రబ్బన్ చేసే చాయ్ రుచి మరెక్కడా దొరకదు. ప్రతిరోజూ ఆయన షాప్‌కి వెళ్లి చాయ్ తాగడం అలవాటుగా మారింది అని తెలిపారు.



## మానవత్వాన్ని చాటిన స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు23) సూర్యాపేట: తమ తోటి విద్యార్థిని యొక్క తండ్రి ఆరోగ్యం క్షీణించి కనీస వైద్య పరీక్షలు చేయించుకోలేని స్థితిలో ఉన్న విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించి, మిత్రమా సంతోషంలోనే కాదు బాధలో కూడా మేమున్నాము నీకు తోడుగా అని నిరూపించారు.వారి యొక్క స్నేహాన్ని చాటుకున్నారు. ఈ ఆర్థిక సాయంలో స్పందన డిగ్రీ కళాశాల అధ్యాపకులు మల్లేష్,జికె, ధనుంజన చారి,వెంకట్ రెడ్డి, సునీల్, నాగ్య ,విజయ్, విజయ్ చంద్ర,సాయి కుమార్, నాగరాజు, శిరీన్,కిరణ్(శ్రీ శివ సాయి జిరాక్స్ సెంటర్) అధ్యాపకులు,భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా స్పందన కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వేణు, పులి అచ్యుతరామ శర్మ, ఎస్ ఎస్ రెడ్డి, సత్యనారాయణ,గార్లు అధ్యాపకులను విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




## రాష్ట్ర అవార్డు అందుకున్న ఇరుకుల్ల వీరేశానికి ఘన సన్మానం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫోటో కాంపిటీషన్లో పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన చెందిన ప్రతిభావంతుడు ఇరుకుల్ల వీరేశం అవార్డు అందుకోవడం గర్వకారణమని పోత్కపల్లి పద్మశాలి సంఘం గర్వంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పోత్కపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇరుకుల్ల వీరేశంకి ఘన సన్మానం నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు దెబ్బట మల్లేశం మాట్లాడుతూ,,"ఫోటోగ్రఫీ కళలో మన ప్రాంతానికి ఇరుకుల్ల వీరేశం పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. ఆయన సాధించిన విజయాలు యువతకు ఆదర్శం" అని పేర్కొన్నారు. అవార్డు సాధించిన ఇరుకుల వీరేశం మాట్లాడుతూ,,"నా ప్రతిభను గుర్తించినందుకు, గౌరవించినందుకు సంఘానికి మరియు మిత్రులందరికీ కృతజ్ఞతలు. ఇకపై ఇంకా మెరుగైన కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున దేవస్థాన ఆలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, డైరెక్టర్ కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి, సంఘం అధ్యక్షులు డబ్బేట మల్లేశం, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, గుండ్లపల్లి శ్రీనివాస్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి




టి ఎస్ సి పి ఎస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్ గండీడ్ ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ టీ ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ గారి పిలుపు మేరకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం. 28 కి వ్యతిరేకంగా ఆగస్ట్ 23 ను బ్లాక్ డే గా పరిగణిస్తూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లా నీటి పారుదల కార్యాలయం, కలెక్టరేట్ లలో నిరసన తెలిపి జీవో నం.28 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే సువర్ణావకాశాన్ని కాలరాస్తూ గత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో జి.ఓ.నం.28 ద్వారా పి ఎఫ్ ఆర్ డి ఏ తో తెలంగాణ రాష్ట్రం అగ్రిమెంట్ చేసుకొని సిపీఎస్ ఉద్యోగుల జీవితాలను చీకటిమయం చేయటం జరిగింది. ప్రభుత్వ , ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట యమపాశంగా మారిన సిపియస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు ప్రభుత్వం పెట్టే భిక్ష కాదు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేసి పాత పెన్షన్ సాధించేదాక విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గారికి జీవో నం 28 ను రద్దు చేసే విధంగా ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను తెలియచేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో. టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘువేందర్ రెడ్డి, మల్లేష్, ఇనాయత్,కృష్ణారెడ్డి, రామానాయుడు, వెంకటేష్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్, గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్, అడ్డకల్ మండల అధ్యక్షులు భాస్కర్, పీఆర్ఎంఈఏ అధ్యక్షులు శ్రీనివాస రావు, కుర్మయ్య, శాంసన్, ప్రియాంక,నీలిమ, ఖురేషి, శ్రీనివాస్, అశోక్, సయ్యద్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై

## కలెక్టరేట్ లో అవగాహన సదస్సు...



– జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టుమాకామ్) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ.. స్వచ్ఛందంగా పని చేయాలి :

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి






ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ వయోవృద్ధుల సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థ ..స్వచ్ఛందంగా పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి ప్రభుత్వ చట్టాలపై, వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు.వృద్ధాశ్రమంలోని వంటశాలను,వసతి గదులను, డైనింగ్ హాలును,స్టోర్ రూమ్,పరిసరాలను పరిశీలించి తగు సూచనలు,సలహాలు అందించి వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పలువులు జడ్జిలు మాట్లాడుతూ అందరూ ఉండి కూడా తమ వారిని అనాధాశ్రమంలో ఉంచడం సరైన పద్ధతి కాదని వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు ప్రేమతో చూసుకోవాలన్నారు. అనాధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తమ వారసుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కొనే వారికి న్యాయ సహాయం కోసం వారానికి ఒక్కసారి ఆశ్రమానికి లాయర్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తామని న్యాయసేవాధికార సంస్థ నిరంతరం పనిచేస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వయోవృద్ధుల సంరక్షణ చట్టాలున్నాయని తల్లిదండ్రుల పేరట ఉన్న ఆస్తిని వారసులు తీసుకొని సంరక్షణలో నిర్లక్ష్యం చేస్తే స్థానిక తహసిల్దార్,ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే సంరక్షణ ఖర్చులతో పాటు వారసుల వద్ద నుండి ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు ఉందన్నారు.స్థానికంగా సమస్య పరిష్కారం కాకుంటే న్యాయ సేవ అధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని అందరికీ న్యాయం చేస్తామని అన్నారు.లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100,తదితర అంశాలను వివరించారు. ఆశ్రమంలో మెరుగైన వసతులు,పరిసరాల పరిశుభ్ర వంటి వాటిపైన దృష్టి సారించి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు సుగాలి నారాయణ,సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కే.వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ,ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ ఆర్.లావణ్య,రెండో వ తరగతి న్యాయమూర్తులు గంప కరుణాకర్,ఏజిపి ఓం ప్రకాష్,లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,సతీష్,విజయ్ కృష్ణ,డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్,తహసిల్దార్ ఉదయ్ కుమార్, సిడిపిఓ వరలక్ష్మి,ఏఎస్ఐ దేవేందర్,అడ్వకేట్ లు చిట్యాల నిఖిల్,రాజేందర్,మచ్చ శేఖర్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీ కొమ్ముల రాధ ఆదిరెడ్డి,నాయకులు నీరటి శ్రీనివాస్,ఆశ్రమ నిర్వాహకులు భరత్ రెడ్డి, మహిపాల్,వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సురవరంకు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 23/ కొత్తగూడెం : సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతిచెందారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘననివాళు లర్పించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించి అయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ




సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యలకోసం, అసంఘటిత రంగ కార్మికులు,గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వానిని బలంగా వినిపించి సమస్యల పరిస్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్దత, నిరాడంబర జీవనశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెడ్డాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర వికాసం తోనే సాక్షర భారత్ : ఎంపీడీవో చిరంజీవి

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో




నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా శనివారం బాలుర ఉన్నత పాఠశాల రాయికల్ లో ఉపాధ్యాయులకు, మహిళా సంఘాల సభ్యులకు, మెప్మా ఆర్పీలకు "ఉల్లాస్" శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి మాట్లాడుతూ అక్షరాస్యత ద్వారానే ఆధునిక సమాజంలో మనిషి సుఖంగా జీవించగలరని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం సామాజిక సేవలో భాగమని అక్షర వికాసం తోనే సాక్షర భారత్ సాధ్యమని అన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి మహేష్ మాట్లాడుతూ గ్రామంలోని సామాజిక చైతన్య కేంద్రాలను సమర్ధవంతంగా వినియోగించుకొని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ దేశాభివృద్ధి ఆ దేశ అక్షరాస్యత పై ఆధారపడి ఉంటుందని అక్షర వికాసంలో భాగంగా మండలంలోని 2152 మంది, పట్టణంలోని 382 మంది నిరక్షరాస్యులను 100శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. మండల పరిషత్ అధికారి సుష్మా మాట్లాడుతూ నిత్య జీవితంలో విద్య యొక్క ఆవశ్యకత చాలా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ లు కడకుంట్ల అభయ్ రాజ్, దొంతి సతీష్, సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ, రాజేష్, శ్రీనివాస్, సీసీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సిద్ధారం లో,రెచ్చిపోతున్న వీధి కుక్కలు, కోతులు





పట్టించు కోవాలన్న ప్రజలు ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ : సత్తుపల్లి మండలం.సిద్ధారం. గ్రామాలో, వీధి కుక్కల బెడద, కోతులు కోతులు బెడద,రోజు రోజుకు అధికంగా పెరుగు తిన్నాయని పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో తిరిగే వారిపై కుక్కలు గుంపుగా దాడి చేస్తున్నాయని,వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ బాధితులు పెరుగుతున్నారనీ బైక్ పైన ఏదో పనిపై వెళ్తున్నప్పుడుఒక్కసారిగా అరుస్తూ కుక్కలు వెంట పడుతుంటాయి.అందులో రాత్రిపూట బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు కుక్కలువెంబడిస్తుంటాయి. ఇలాంటిపరిస్థితిలో బైక్ మరింత వేగంగా నడిపి ప్రమాదాలకుగురైన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయి. చికెన్, మటన్ దుకాణాల వద్ద వీటి బెడద అధికంగా ఉంటయని క్షణక్షణం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తిరుగుతున్నామనిఇప్పటికే జిల్లాలో చాలామంది కుక్కకాటుకు గురయ్యారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలయజేశారు ముఖ్యంగా పిల్లలపై తరచుగా దాడులు చేస్తునయని ఇకనైనా అధికారులు పట్టించుకోవలని ప్రజలు తెలయజేస్తున్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం..




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవా ఫౌండేషన్ నందు జయంతి గ్రామస్తులు కీర్తిశేషులు ఇప్పల కాశి రెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా వారి సతీమణి ఇప్పల వెంకటరమణ కుమార్తెలు సుధారాణి పద్మజ మనవడు మనవరాలు అరవింద్ రెడ్డి తన్విష్ రెడ్డి హాసిని వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహొన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కాశీ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చీకట్ల మొండయ్యకి ఘన సన్మానం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మల్లికార్జున దేవస్థానం చైర్మన్‌గా నూతనంగా ఎన్నుకోబడిన చీకట్ల మొండయ్య ని డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి, పద్మశాలి సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మొండయ్య ఎన్నిక స్థానిక ప్రజలకు గర్వకారణమని, ఆయన పదవిలో ఉండగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొండయ్య మాట్లాడుతూ,, తాను చేపట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, ఆలయం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆలయం అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించి, సమాజం నుండి వచ్చే సూచనలను గౌరవిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డబ్బేట మల్లేశం, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, గుండ్లపల్లి శ్రీనివాస్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, ఇరుకుల్ల వీరేశం మరియు తదితరులు పాల్గొన్నారు.




# 18 ఏళ్లలోపు వివాహం నేరం న్యాయమూర్తి పట్టాభి రామారావు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన అవగాహనా కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె. పట్టాభి రామరావు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె. పట్టాభి రామరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత ముక్కుపచ్చల ఆడపిల్లలకు మూడు ముళ్లతో భవిష్యత్ నాశనం చేయకుండా చదువు, క్రీడలు సాంస్కృతిక రంగాలలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి అందుకోసం ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది పిల్లలు ఏ రంగంలోనైనా అభివృద్ధి చెందేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలి అని అన్నారు అలాగే పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరం అని దానికి సహకరించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వివాహాల సమయంలో వయస్సు నిర్ధారణ కోసం ఆధార్ కార్డు కంటే పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం సంబంధిత జనన మరణ రికార్డు అధికారి లేదా పాఠశాల హెడ్‌మాస్టర్ ఇచ్చిన సర్టిఫికేట్‌ను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి అని పురోహితులకు సూచించారు గ్రామీణ ప్రాంతాలలోని అర్చకులు పురోహితులు కూడా బాల్య వివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ అవగాహనా కార్యక్రమంలో జాగృతి పోలీస్ కల బృందం నిర్వహించిన నాటిక అందరిని ఆకట్టుకుందికార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సంతోష్,జిల్లా బాలల పరిరక్షణ ఇన్‌చార్జ్ అధికారి ఎస్. ప్రవీణ్ కుమార్, సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి, జిల్లా మిషన్ శక్తి కోఆర్డినేటర్ కళ్యాణి, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ షైక్ జానీ పాషా, మండల ప్రాజెక్ట్ మేనేజర్, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ జెండర్ ఎక్స్పర్ట్ శ్రీమతి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.



# ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

ప్రజా గొంతుక/ మల్యాల ఆగస్టు మల్యాల మండల కేంద్రంలో ఇటీవల మంజూరు చేసిన ఐమాక్స్ లైట్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్థానిక నాయకులతో కలిసి మల్యాల అంగడి బజార్లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి లక్ష్మారెడ్డి దారం ఆది రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరిశ్రీనివాస్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, ముత్యాల రామలింగ రెడ్డి, చంద్రశేఖర్, కంచర్ల లక్ష్మణ చారి, మేక లక్ష్మణ్, వంశిధర్, కోరేపువెంకటేష్, కటకం వినయ్ , నులుగొండ సురేష్, బాబు, శ్రీనివాస్, జగదీశ్వర్,నక్క అనిల్ , పృధ్వీరాజ్, పంచాయతీ కార్యదర్శ శ్రీకాంత్, బాలే శ్రీనివాస్, దేవన్న ,బట్టు విజయ్ , శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న అశోక్ కుమార్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మండల కేంద్రానికి చెందిన స్నేహ ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ అశోక్ కుమార్ జాతీయ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డుకు ఎంపికయ్యారని ట్రస్మా జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి తెలిపారు హైదరాబాదు లోని నియో కన్వెన్షన్ హాల్లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్, ఉత్తమ కరస్పాండెంట్ అవార్డుల కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు మధుసూదన్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించిన కరస్పాండెంట్లకు, ప్రిన్సిపల్లకు జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు నిత్యం విద్యార్థినీ విద్యార్థులతో మమేకమై విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న విద్యావంతులను గుర్తించి సన్మానించడం ఎంతో గర్వంగా ఉందన్నారు జిల్లాకు చెందిన ఉత్తమ కరస్పాండెంట్లుగా, కంది గోపాల్ రెడ్డి , సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్, కాకతీయ బ్రిలియం స్టార్ కరస్పాండెంట్ కమలాకర్ రావు, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్ల నాగార్జున రెడ్డి, స్నేహ ప్రగతి రెస్పాండెంట్ అశోక్ కుమార్,విశ్వజనిత్ కరస్పాండెంట్ హరికుమార్, శ్రీ సాయి విద్యాలయం కరస్పాండెంట్, గడ్డం వెంకటేశ్వర్లు, విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ గిరిధర్, వికాస్ యుపిఎస్ కాపుల కనపర్తి కరస్పాండెంట్ కుమార్, ఉత్తమ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అవార్డులు దక్కాయి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రస్మా ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి ,వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ,అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ ...

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశంఆగస్టు 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నానో యూరియా వాడడం వల్ల అధిక లాభాలు





ఉమ్మడి గండీడ్ మండల ఏవో నరేందర్ గండీడ్ ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం నానో యూరియా వాడడం వల్ల పంట అధిక దిగబడి ఉంటుంది అని ఏ వో నరేందర్, పి ఏ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు, సాధారణ యూరియా కంటే నానో యూరియా వాడడం వల్ల వ్యవసాయానికి సులభతరం చేసుకోండి అని రైతులకు సూచించారు. సాధారణ యూరియా యొక్క 45 కేజీల బస్తాకి బదులుగా నానో యూరియా 500 మి లీ సరిపోతుంది అని సూచించారు. సాధారణ యూరియా ఎకరాకు రెండు బస్తాలు అవసరమైతే నానో యూరియా 500 మి లీ సరిపోతుందని మరియు నానో యూరియా పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట యొక్క అన్ని భాగాలకు అంది సులభంగా చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో. పగిడియల్ గ్రామానికి చెందిన రైతు బంగారు కృష్ణయ్య, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు గాజుల కృష్ణయ్య,రాములు, లింగాయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు హనుమన్ పల్లి భాస్కర్ మరియు ఇతర రైతులు నేరుగా ముందుకు వచ్చి నానో యూరియాను కొనుగోలు చేశారు.

# గణేష్ నవరాత్రి - మిలాద్ ఉన్ నబీ పండుగలు శాంతియుత వాతావరణంలో జరగాలి...

– సిపి అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్ ప్రజా గొంతుక రామగుండం ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నవరాత్రి, మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యం, సోదరభావంతో జరిపేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్‌లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల మత పెద్దలు, గణపతి మండప నిర్వాహకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్ మాట్లాడుతూ,ప్రతి మండపం నిర్వాహకులు సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను అనుసరించాలని సూచించారు.గత సంవత్సరం 4,786 విగ్రహాలు ఏర్పాటైనప్పటికీ, ఈ సంవత్సరం సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు.మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, 24 గంటల పహారా ఉండడం తప్పనిసరి అని చెప్పారు.డీజేలకు అనుమతులు లేవని, లక్కీ డ్రాలు, జూదాలు, బలవంతపు చందాలు నిషేధమని స్పష్టం చేశారు.మద్యం సేవించి మండపాలకు రాకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.విద్యుత్ కనెక్షన్లు పొందే ముందు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి అని, నాణ్యమైన వైర్లు వాడాలని హెచ్చరించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, పుకార్లకు లొంగకూడదని, అలా చేసి మత ఘర్షణలు రేపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పండుగల సందర్భంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ అమలు చేస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుందని చెప్పారు. ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే డయల్ 100 లేదా 8712656597 కంట్రోల్ రూమ్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపీఎస్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీలు, సీఐలు, ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

టి ఎస్ సి పి ఎస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్ మహబూబ్ నగర్ ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా టీ ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ గారి పిలుపు మేరకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం. 28 కి వ్యతిరేకంగా ఆగస్ట్ 23 ను బ్లాక్ డే గా పరిగణిస్తూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లా నీటి పారుదల కార్యాలయం, కలెక్టరేట్ లలో నిరసన తెలిపి జీవో నం.28 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే సువర్ణావకాశాన్ని కాలరాస్తూ గత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో జి.ఓ.నం.28 ద్వారా పి ఎఫ్ ఆర్ డి ఏ తో తెలంగాణ రాష్ట్రం అగ్రిమెంట్ చేసుకొని సిపీఎస్ ఉద్యోగుల జీవితాలను చీకటిమయం చేయటం జరిగింది. ప్రభుత్వ , ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట యమపాశంగా మారిన సిపియస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు ప్రభుత్వం పెట్టే భిక్ష కాదు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేసి పాత పెన్షన్ సాధించేదాక విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గారికి జీవో నం 28 ను రద్దు చేసే విధంగా ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను తెలియచేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో. టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, ఇనాయత్,కృష్ణారెడ్డి, రామానాయుడు, వెంకటేష్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్, గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్, అడ్డకల్ మండల అధ్యక్షులు భాస్కర్, పీఆర్ఎంఈఏ అధ్యక్షులు శ్రీనివాస రావు, కుర్మయ్య, శాంసన్, ప్రియాంక,నీలిమ, ఖురేషి, శ్రీనివాస్, అశోక్, సయ్యద్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు














## కొత్తరేషన్ కార్డులు, ఇంటికి వెళ్లి, అందిస్తున్న సిద్ధారం యువ కాంగ్రెస్ నాయకులు:

సత్తుపల్లి ఆగస్టు 23,ప్రజా గొంతుక న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా,సిద్దారం గ్రామానికి మంజూరైన 22ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు జరుపుకుంటున్నారుఅందులో భాగంగా. నక్క . ఆదిలక్ష్మి, ఇంటికి ఈరోజు స్లాబ్ వేయడం జరిగింది.గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున వారిని అభినందిస్తున్నాము, మిగతా వారు కూడా ఇళ్లు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేపట్టాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశిస్తున్నారు. అభివృద్ధి పథకాలను, ఇంటింటికి వెళ్లి, వివరిస్తూ, వాళ్ళ అవసరాలను గుర్తించి, వివరాలు అడిగి తెలుసుకుని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో, గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి, మహిళలకు ఫ్రీ బస్సు ఇందిరమ్మ గృహాలు, వృద్ధాప్య పెన్షన్లు,మరియు ఇందిరమ్మ గృహాల పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో, మట్టా చెన్నారావు, గొల్లమూడి మధు, కొండా వినయ్, కృష్ణయ్య. తాళ్ల రాజేంద్ర, కెన్నెరా, రాంబాబు, త డకముళ్ళ ప్రసాద్, హర్ష, నల్లంటి. రాంబాబు,గద్దల రామకృష్ణ. గద్దల బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత రాదు పకడ్బందీగా సరఫరా...

– ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో



ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ,, జిల్లాలో వర్షాకాల పంటలకు అవసరమైన యూరియా సరఫరా పకడ్బందీగా జరుగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా అందుతున్నదని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఇప్పటివరకు రైతులు 65%-%70% యూరియా వినియోగించుకున్నారని వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో 21,581 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, కొత్తగా సాగులోకి వస్తున్న భూములకు 65 టన్నుల యూరియా అవసరం ఉంటుందని తెలిపారు. బీజేపీ%-%బీఆర్ఎస్ పార్టీలు కల్పిత కొరతను సృష్టిస్తున్నాయని విమర్శించారు. రామగుండం ఎరువుల కర్మాగారం 78 రోజులుగా మూతపడి ఉందని, దానిని ప్రారంభించడం కేంద్ర బాధ్యత అని అన్నారు. తెలంగాణకు యూరియా సరఫరాలో కేంద్రం విఫలమైందని, ఎంపీలు ప్రశ్నించినా స్పందించడం లేదని మండిపడ్డారు. జిల్లాలో 4 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి యూరియా తరలింపును అడ్డుకున్నామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 నుండి 31వరకు పోస్ట్ కార్డుల ఉద్యమం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం ఆగస్టు 20 నుండి 31 వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఎంపి రాహుల్ గాంధీ కి ఈ ప్రభుత్వము ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఆరవ గ్యారెంటీగా ఉద్యమకారుల అంశాన్ని ప్రవేశపెట్టి 250 గజాల ఇంటి స్థలాన్ని నెలకు 25 వేల పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చినా రు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పోస్టు కార్డుల ద్వారా రాహుల్ గాంధీ కి రాష్ట్రంలోని నలుమూలల నుండి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తహసీల్దర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేత.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:23:: మద్దూరు న్యూస్::రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపీఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల తపస్ ఉపాధ్యాయులు, బూరుగు కనకయ్య, కేమిడి భాస్కర్, హరిప్రసాద్, రామకృష్ణ, కార్తీక్, మాచర్ల భాస్కర్, బాలరాజు, బవేష్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు పాఠశాలలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేసి, మధ్యాహ్న భోజన విరామ సమయంలో మద్దూరు మండల తహసీల్దార్ ఏ.జి.రహీం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు.




## గణేష్ ఉత్సవాలు షురూ ఈ జాగ్రత్తలు మర్చిపోకండి... భాజపా నాయకులు గాలి సంపత్ యాదవ్

మేడ్చల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి వినాయక నవరాత్రి ఉత్సవాలకు నగరం సిద్ధమవుతున్న వేళ నిర్వాహకులు ముందుగానే గణనాథులను మండపాలకు తరలించడం అనేది ఎంతో సాహసంతో కూడిన పని. ఈ మధ్యలో కొన్ని అనుకోండి సంఘటనలు జరిగినవి .అలాంటి జరగకుండా మన మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు గాలి సంపత్ యాదవ్ ఎలాంటి అనుకోని సంఘటనలు జరగకుండా



విజయవంతంగా గణేష్ నవరాత్రులు జరగడానికి కొన్ని సూచనలు చేశారు అందులోవిగ్రహాల ఎత్తును బట్టి మార్గాన్ని ఎంచుకోండి. విగ్రహాలు తీసుకొని పోయేమార్గంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే ముందుగానే విద్యుత్ అధికారులకు తెలియజేయండి. వెళ్లే మార్గంలో వైర్లు ఎక్కువగా ఉంటే విగ్రహానికి వైర్లు తాకే సందర్భం ఉన్నట్లయితే ముందుగానే విద్యుత్ అధికారులకు తెలియజేసి మీ విగ్రహాన్ని జాగ్రత్తగా మండపాల వద్దకు తీసుకెళ్లండి .విద్యుత్ తీగలు తెగిన ,అత్యవసర పరిస్థితి ఏర్పడిన 1912 గాని సమీపంలో ఉన్న ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ కు తెలుపగలరు. ఈ విధంగా మీ గణేష్ నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఎంతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను భాజపా నాయకులు గాలి సంపత్ యాదవ్ నగరవాసులకు తెలియజేశారు .



## సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆవేదనపై మంత్రి సురేఖ విజ్ఞప్తి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనివారం దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి మెమోరాండం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పాత కాంగ్రెస్ నాయకులకు ఇప్పటివరకు ఏ పదవులు గాని ఇందిరమ్మ కమిటీల్లో స్థానాలు గాని పార్టీ మీటింగుల సమాచారం గాని అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యం ఇస్తూ సీనియర్ నాయకులను విస్మరించడం సరైనదికాదని పేర్కొన్నారు అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత కాంగ్రెస్ నాయకులకు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ టికెట్లు ఇవ్వాలని కోరారుదీనిపై మంత్రి కొండా సురేఖ స్పందిస్తూ వారి సమస్యలను వెంటనే టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ ఇన్‌చార్జ్ నటరాజన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

సీఐ మన్మధ కుమార్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు. రోడ్డు ప్రమాదాలు,అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరం అవుతున్న నేపథ్యంలో అటువంటి వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ తెలిపారు. శనివారం పురపాలక కేంద్రం గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం యొక్క పూర్వపు చీఫ్ ప్రకాష్ మణి దాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణదాతలు చేసిన వారు అవుతారని అన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భార్గవ్, బ్రహ్మ కుమారిస్ సెంటర్ ఇన్చార్జ్ స్వర్ణలత, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం, వాలంటరీస్ ముత్యాలు, లక్ష్మి,మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

ఆదివారం 24 ఆగస్టు 2025

# అదృశ్యమైన బొగ్గుల శ్రీను కనబడక వారం రోజులు

వెంకటాపురం, ఆగస్టు 23, ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండల, కేంద్రానికి చెందిన బొగ్గుల శ్రీను (49) అదృశ్యమై వారం రోజులు గడిచినా ఎలాంటి సమాచారం లభించక పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 16వ తేదీన శివాలయం సమీపంలోని



కంకల వాగు వంతెన వద్ద శ్రీను కనిపించినట్లు స్థానికులు చెబుతు న్నారు. ఆ సమయంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆయన ప్రమాదవశాత్తు వాగులో పడిపోయి ఉంటారనే అనుమానం వ్యక్తమవుతోంది. దీంతో బంధువులు, మత్స్య కారులు వాగు ఒడ్డున గాలింపు చేపట్టారు. గోదావరి వరకు అన్వేషించినా ఎటువంటి ఫలితం దొరకలేదు. ఇటీవల గోదావరి వరదల కారణంగా కంకలవాగులోనూ వరద నీరు ఉధృతంగా పారిపోవడం గాలింపుకు అడ్డంకిగా మారింది. వెంకటాపురం బస్టాండ్ సెంటర్లో బజ్జీలు, బోండాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న శ్రీను అందరితో స్నేహంగా ఉండే వ్యక్తిగా పేరుపొందారు. అందరితో కలిసిమెలిసి తిరిగే ఆయన ఆచూకీ దొరకక పోవడంతో కుటుంబం, బంధువులు ఆవేదన చెందుతున్నారు. బొగ్గుల శ్రీను అదృశ్యం స్థానికంగా మిస్టరీగా మారింది.

# .గర్భిణీలలో హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని...

.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య సిబ్బందిని ఆదేశించారు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 23 ఆగస్ట్ (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఒంటల్‌పేట్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్,వైద్యుల హాజరు,ఓపీ నమోదు, సిబ్బంది హాజరు, ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్ అమలు,మందుల లభ్యత తదితర అంశాలను సమీక్షించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అన్ని వైద్య సేవలు జిల్లా స్థాయిలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు.డెలివరీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.రక్తహీనతతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని, అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రుల్లో తగిన వైద్య సేవలు మరియు రక్తం అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి ఏఎన్ఎం, ఆశా కార్యకర్త గర్భిణీలలో ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించి,తగినజాగ్రత్తలుతీసుకోవాలని,గర్భిణులు సురక్షిత ప్రసవం జరిగే వరకు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.గర్భిణుల ఆంటీ నాటల్ కేర్ ఏఎంసి నమోదు ఖచ్చితంగా చేయాలని, ఒకవేళ వారు వేరే ప్రాంతాలకు వలస వెళ్ళిన పక్షంలో ఆ వివరాలను సక్రమంగా నమోదు చేసి జాబితా రూపంలో ఉంచాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహించాలని,మలేరియా, డెంగ్యూ,చికెన్‌గునియా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందుల నిల్వ ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప, డాక్టర్ మాధుర్య,వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో కామ్రేడ్స్ సురవరం సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ నల్గొండ పార్లమెంటు శాసనసభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి 10:10 తుది శ్వాస విడిచారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ పార్లమెంటు సభ్యులుగా రెండు దశాబ్దాలుగాఎంపీగా గెలుపొందారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ సిపిఐ పోరాటంలో నల్లగొండ జిల్లాలో ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని,మర్రిగూడ మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలే మల్లయ్య తెలుగుదేశం పార్టీ తరఫున వారికుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.




# మల్యాల ఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ

ప్రజా గొంతుక/మల్యాల,జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయం, జగిత్యాల నందు జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశం జిల్లాఎస్పీ అశోక్ కుమార్ మల్యాల పోలీస్ స్టేషన్ యస్. ఐ ఏ. నరేష్ కుమార్ పోలీస్ స్టేషన్ అన్ని విభాగాలలో జిల్లాల్లోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందున ఉత్తమ ఎస్ హెచ్ ఓ-ఎస్సై గా మల్యాల యస్. ఐ. ఏ . నరేష్ కుమార్ ను అభినందించి ప్రశంశ పత్రం అందించారు.





# శ్రావణమాస ముగింపు ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాస ముగింపు ఉత్సవం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణమాసం 30 రోజులు దేవాలయంలో ప్రతినిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించుకుని మొదటి శుక్రవారం కుంకుమార్చన మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకోవడం జరిగింది.శనివారం రోజు ఉదయం నుండి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము లక్ష బిల్వార్చన కార్యక్రమం వేద పండితులచే భక్తుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా చౌటుప్పల ఆర్యవైశ్య సంఘం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిల మురళి సంధ్యా దంపతులు, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్ తూర్పాటి నరసింహ, ఉప్పల కృష్ణ కుసుమ దంపతులు, మంచి కంటి భాస్కర్ గుప్తా ప్రమీల, దంపతులు, సుర్వినరసింహా గౌడ్ ,పాత్రికేయులు సామిడి రాఘవరెడ్డి,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జీనీ మంజుల, సంద గల విజయ సతీష్ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దాచేపల్లి రాజు నాంపల్లి శ్రీనివాస్ దాచేపల్లి శ్రీను, కంశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ పద్మ దంపతులు, కొసనం రామ్ రెడ్డి అనురాధ దంపతులు, బుడిగ బాలకృష్ణ , గుజ్జుల రవీందర్ రెడ్డి, వి ఎల్ కె శ్రీనివాస్ గుప్తా, సింగర్ కొండ శ్రీనివాస్, సముద్రాల వాణి, ఉప్పల కేదార్నాథ్, వీరమల్ల సూర్యనారాయణ, దాడి పద్మ, కీర్తన, పోలోజు జ్యోతి, నిమ్మల ఆండాలు, కాసుల కౌసల్య, వర్కాల మంజుల, పబ్బు మౌనిక, రాజపేట శ్రీలత, బొడ్డు నిర్మల, అరుణ భూపాల్ చారి, తదితర మహిళా భక్తులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.




# బయోస్టడ్ ఇండియామిటెడ్ కంపెనీ. విద్యార్థులకు, అందించిన స్కాలర్షిప్,

సత్తుపల్లి ఆగస్టు 23 ప్రజా గొంతుక న్యూస్ : వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలో 10మంది మెరిట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున మొత్తం రూ 25000 లు విద్యార్థులక బయోస్టడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మరియు శ్రీ అరుణోదయ ఎంటర్ప్రైజెస్ షాపు మర్లపాడు తరపున విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ కంపెనీ మేనేజర్ రాఘువేంద్రరావు పాల రామ్మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లి పిఎస్ పరిధిలో గల గణేష్ నగర్ లో నివసించే వేముల రూప తన భర్త తో గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. గత కొన్ని నెలలుగా వేముల నరేష్ (30) ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ డబ్బులు పోగొట్టుకున్నాడు, ఇదే విషయం పై వేముల రూప తన భర్తను నిలదీయగా అతను ఆమెతో వాదించి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి మరలా ఇంటికి రాలేదు. ఇట్టి విషయంపై వేముల రూప



మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసుకొని అతని గురించి వెతకడం జరుగుతున్నది. కావున ఇట్టి వ్యక్తి ఎవరికైనా కనబడినచో మేడిపల్లి పోలీస్ వరకు సమాచారం ఇవ్వగలరు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహన్, మారుతీ ప్రసాద్,ఆయేషా సరీనా ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ అన్నారు. శనివారం స్థానిక ప్రియదర్శని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు.హుజూర్ నగర్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు హుజూర్ నగర్ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి ఆది అమలులోకి వచ్చింది అన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఎస్ ఐ మోహన్ బాబు, ఆయా పాఠశాలల అధిపతులు పశ్య శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదా హుస్సేన్, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి కి అభిషేకాలు ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శనివారం రోజున చౌటుప్పల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏరియాలోని మారుతీ నగర్ కాలనీలో ఉన్న శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో అభిషేక పూజలు ఘనంగా జరిగాయి. శ్రావణమాస ముగింపు శనివారాన్ని పురస్కరించుకొని



దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ వ్యవస్థాపక కుటుంబీకులైన ముత్యాల సత్తిరెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ముత్యాల మోహన్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, ముత్యాల హనుమంత రెడ్డి, ముత్యాల రామ నరసమ్మ, ముత్యాల పుష్పలత, ముత్యాల ధనలక్ష్మి, సామెడి రాఘవరెడ్డి ఈ యొక్క అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయం ఎంతో మహిమ కలిగిన ఆలయం అన్నారు. కోరిన కోరికలను నెరవేరుస్తూ ఆంజనేయ స్వామి భక్తుల హృదయాలలో నిలిచిపోయారని తెలిపారు. ఆలయ అభివృద్ధి కి ఇకపై కూడా తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. భక్తులు సైతం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస చారి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మంచికంటి భాస్కర్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు దండ అరుణ్ కుమార్, పోలోజు శ్రీధర్ బాబు, బొడిగె బాలకృష్ణ, ఆలయ ప్రతినిధులు గోశిక బిక్షపతి నామని వీరేశం ఎన్నం బాలరాజు, కలకుంట్ల శివ, కర్నాటి జనార్ధన్, అనమోని చంద్రయ్య, కొలను రామదాసు, తీరందాసు జగన్నాథ్, బొడిగ భాస్కర్ ,గోష్క ప్రభాకర్, సుంకి రవి, గుర్రం బాలరాజు, అనంతుల నరసింహ, నల్ల జంగయ్య, రాము, గర్దాసు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రభుత్వ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు.

మార్కెట్ వ్యాల్యూ పెంచితే స్టాంప్ డ్యూటీ తగ్గించాలి. రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు23) సూర్యాపేట:రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతుందని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో ఆ సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసి మాట్లాడారు. ఎంతోమంది రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడిన నిరుద్యోగులు గత రెండేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల రేట్లు ప్రభుత్వం మూడు రేట్లు పెంచితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సామాన్య బిల్డర్లు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవడం ఆపకపోతే రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేస్తామని చెప్పారు. చిన్న చిన్న ప్లాట్లు, భూములు అమ్ముకునే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. మార్కెట్ వ్యాల్యూ పెంచితే స్టాంప్ డ్యూటీ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్ కొరకు పదివేల రూపాయలు చెల్లించిన వారి విషయంలో ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్న వాటిని గుర్తించి నూతన భవనాలు నిర్మించి పూర్తిస్థాయిలో సిబ్బందిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సర్వర్ డౌన్ మూలంగా చలాన్లు ఫెయిల్ అవుతున్నాయని అన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్ కు జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు, జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలాహాదరుడు, దేవత కిషన్ నాయకు జిల్లా ప్రధాన కార్యదర్శి, వెన్న శ్రీనివాస్ రెడ్డి, రియల్ ఎస్టేట్ జిల్లా ఉపాధ్యక్షుడు, %ంఎ% బాబా, బండారు రాజా, జిల్లా కోశాధికారి పాల సైదులు,షేర్ సుధాకర్ రెడ్డి పంతంగి శ్రీనివాస్ గౌడ్, పంతంగి దశరథ, మధిరాల సతీష్, బొడ్ల రమేష్, నిరంజన్, శోభన్ రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి కంభంపాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, సారగండ్ల కోటేశు, తాండూ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: చర్ల మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలపై అటవీశాఖ అధికారులు పెట్టిన కేసులను ఎత్తివేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ భద్రాచలం డివిజన్ సెక్రెటరీ మొసలి సతీష్ భద్రాచలం ఐటిడిఏ పిఓ కి వినతి పత్రం అందజేశారు. మామిడిగూడెని చెందిన 50 కుటుంబాలు 1995 నుంచి సర్వేనెంబర్ 62, 65 లో సాగులో ఉన్నారు ఈ మధ్యకాలంలో దుమ్ముగూడెం కు చెందిన ఫారెస్ట్ వారు అక్రమంగా భూమి లోకి వచ్చి ఆదివాసులను బెదిరించి పంటలు పీకినట్టుగా మొక్కలు తీసేసినట్టుగా కేసులు నమోదు చేశారు. తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆ భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని అన్నారు. చర్ల మండలంలో ఆదివాసి ప్రజలకు హక్కులు ఉన్న భూమిలోకి పోయే పరిస్థితిని ఫారెస్ట్ వారు కల్పించడం లేదని సాగులో ఉన్న భూములను గుంజుకొని అమాయకులైన ఆదివాసులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. గతంలో కూడా ఫారెస్ట్ వారికి గుర్తు చేశాం అయినా మామిడిగూడెం కూడా చెందిన తొమ్మిది మంది మహిళలని అరెస్టు చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసి ఒకరిని వదిలిపెట్టి ఇంకొక ఎటుపోయారో తెలవని పరిస్థితిలో ఉన్నదని ఆచూకీ దొరకడం లేదని వారు పిఓ కి గుర్తు చేశారు తక్షణమే ఆ మహిళ ఆచూకీ తెలపాలని సర్వేనెంబర్ 62 65 భూములు ఆదివాసి ప్రజలకు పంచాలని 1/70 యాక్టు ఏజెన్సీ చట్ట ప్రకారం ఇక్కడ ఆదివాసులని అధికారులు గానీ నియమించాలని ఇక్కడ ఫారెస్ట్ వారు సామాజిక వర్గాల తోటి అధికారం చాలా ఇస్తున్నారని ఇది మానుకోవాలని వారన్నారు ఏ సామాజిక వర్గమైన పేద ప్రజలకు న్యాయం చేసేటట్టుగా చట్టాలకు అనుకూలంగా లోబడి పని చేయాలని వారు గుర్తు చేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఇంకో మహిళ ఆచూకీ వెల్లడించాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా తెలియజేస్తున్నాం. అనంతరం పిఓ గారు ఈ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని ఫారెస్ట్ వారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లం. రామకృష్ణ, తెల్లం పెంటమ్మ, కొమరం సమ్మయ్య, చల్లం శ్రీను, శ్యామల అరుణ, తెల్లం వెంకటరమణ, కొమరం రామక్క, తదితరులు పాల్గొన్నారు.

# సురవరం మరణం వామపక్ష,ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు




సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ప్రముఖ కమ్యూనిస్టు అగ్రనేత,సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో, బస్టాండ్ ఎదురుగా కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతు ఏఐఎస్ఎఫ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడంతో పాటు భారత దేశ వ్యాపితంగా సీపీఐ పార్టీ ప్రజాపోరాటాలను విస్తృతం చేసారని,2012 నుండి 2019 వరకు జాతీయ కార్యదర్శిగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని. నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా1998,2004 సంవత్సరాలలో 2 పర్యాయలు ఈ ప్రాంత ప్రజల సమస్యలతో పాటు, దేశంలో ముఖ్యమైన చట్టాలను రూపొంది%ూా%చడంలో సురవరం క్రియాశీలక పాత్ర పోషించారని, ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం కోసం పార్లమెంట్ లో కొట్లాడి సాధించిన గొప్ప వ్యక్తి అన్నారు.నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించారని, ఆయన ఎంపీ ఉన్న సమయంలో డిండి,నక్కలగండి ఎత్తిపోతల సాధన కోసం పాదయాత్ర చేశారన్నారు .ఆయన ఉపన్యాసాలు శత్రువును సైతం మెప్పించేలా ఉండేవని అలాంటి నాయకుడు నేడు మనమధ్య లేకపోడం సీపీఐ పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి లోటని వారి స్ఫూర్తిని భావితరాలకు అందేలా అందరు కృషి చేయాలని అన్నారు.సురవరం పార్థివ దేహాన్ని హైదరాబాదులో హిమాయత్ నగర్ లో ముగ్దూన్ భవన్ కు ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రముఖుల, ప్రజల, పార్టీ కార్యకర్తల సందర్శనార్థం ఉంచుతారన్నారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో ర్యాలీగా బయలుదేరి గాంధీ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల పరిశోధనార్థం అప్పజెపుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్,టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల బిక్షపతి, రహమాన్, బేధారకోట యాదయ్య, గంగన బోయిన నర్సింహా, ఉబ్బు దర్శన్, మేడి మహేష్, కే ఈశ్వర్, స్వామి, ఆరుట్లవ్ బాబు, బి యాదయ్య, తిరిగి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.





# దైవచింతనతో మానసిక ప్రశాంతత

శ్రావణమాసం చివరి దినం అమావాస్యను పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు. దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండవెలికి చర్ల పరిధిలోని ఏకశిల పర్వతంగా పిలువబడిన శ్రీ పాంబండ పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రావణమాసం చివరి దినంగా భావించుకొని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో రామలింగేశ్వర స్వామి దర్శనాన్ని చేసుకోవడం సంతోషకరమని అన్నారు.స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న భక్తులకు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకి అర్హతగల వారు దరఖాస్తు చేసుకోవాలి



అర్హులను గుర్తించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలి – నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు (నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: 23 :ఆగస్టుజాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ మండల రెవెన్యూ అధికారులతో నిర్వహించారు.ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుషులు లేదా మహిళలు సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని తమ కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంత్యోదయ అన్నా భీమా యోజన,జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులుగా స్పష్టం చేశారు.ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత ఆయా మండల తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని,దరఖాస్తుతో పాటుగా మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం,వ్యక్తిగత గుర్తింపు పత్రం,చిరునామా రుజువు,దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని,అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం,చిరునామా రుజువు,వయస్సు,కుటుంబ సభ్యుని ధ్రువపత్రం,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు,ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3,500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.కావున జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి,2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు.ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు.మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు.ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు,తాసిల్దారులు, ఎంపీడీవోలు,ఏపీఎం లు కృషి చేయాలని ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు.ఆర్.డి.ఓ,సబ్– కలెక్టర్ లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎం లు,తహసిల్దారులు,ఎంపీడీవో లతో సమావేశం నిర్వహించాలని చెప్పారు.వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నింటిని ఆయా మండల తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకు సమర్పించాలని,ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత గల దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని సూచించారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 23 ఆగస్టు 2025. చెన్నారావుపేట మండలం , అక్కల్ చెడ గ్రామం లోని కట్టయ్యపల్లి లో శనివారం ( 23 ఆగస్టు , 2025 ) రోజున అకస్మాత్తుగా ట్రాక్టర్ ప్రమాదంలో , సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మంకు శశిరేఖ మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వారి గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు మల్లా రెడ్డి , కర్నాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి లను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్, యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి ,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, వట్టే శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ ,మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, బాధవత్ పెద్ద వీరు, వీరు నాయక్, బాలు నాయక్ ,బొంత సురేష్, జయేందర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి మాలోత్ బీమా, భూక్య ఊమ్లా, పుల్లా రెడ్డి ,ఆకుల అశోక్ తేజవత్ శివ ,అశోక్ జిడ్డి బాబు ,ఇస్లావత్ భద్రు ,తేజవత్ రాజు, లావుడ్యా స్వామి, భూక్య కుమార్, రాజు ,శివ ,ప్రవీణ్ లావుడ్యా రమేష్, మూడు వెంకన్న ,డాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 24 ఆగస్టు 2025

# గ్రామాలలో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ ప్రజా గొంతుక ఆగస్టు 23 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని ములకలపల్లి మండలం ప్రజా పరిషత్ ఎంపీడీవో కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వినతి.ములకలపల్లి మండలంలో పారిశుధ్య పనులు సత్వరం చేసి.డెంగ్యూ,మలేరియా,అంటూవ్యాధులు ప్రబలకుండా ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో పారిశుధ్యం పనులు నిర్వహణలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ములకలపల్లి మండల పరిషత్ అధికారి ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామాల్లో ఉన్నటువంటి మురికి కాలువలు,రోడ్ల మరమ్మతులు,పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు.ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ములకలపల్లి మండల వ్యాప్తంగాపారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ములకలపల్లి మండల వ్యాప్తంగా జనాభా పెరుగుదల దృష్ట కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లో పారిశుధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు.ములకలపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా,వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా మలేరియా,డెంగ్యూ,అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మారం చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిదంగా గ్రామ పంచాయతీ కార్మికులు,మరియు పంచాయతీ కార్యదర్శుల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ మండల నాయకులు నకిరకంటి నాగేశ్వరరావు,యర్రగొర్ల రామారావు,బండారు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.




# వీధి వ్యాపారాలు చేసే ప్రాంతాలను జోన్లు గా విభజించిన మున్సిపల్ కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ శనివారణ రోజు చౌటుప్పల్ పట్టణం లో మున్సిపల్ కమీషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి మున్సిపల్ స్టాఫ్ కలిసి వీధి వ్యాపారులు వ్యాపారం చేసే ప్రాంతాలను గ్రీన్ జోన్, అంబర్ జోన్, రెడ్ జోన్ లు గా విభజించారు.గతంలో వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి,వ్యక్తిగతంగా 10,000/-,20,000/-,50000/- ఋణాలు ఇప్పించామని, ప్రస్తుతం వీధి వ్యాపారులను సంఘాలు గా చేయించి, బ్యాంకు నుండి ఋణాలు ఇప్పిస్తామని చెప్పారు.రెడ్ జోన్ లో వ్యాపారం చేసే వారికి, గ్రీన్ జోన్ లో స్థలం కేటాయిస్తామని, రెడ్ జోన్ లో వ్యాపారం చేయకూడదని రెడ్ జోన్ లో వ్యాపారం చేస్తే,వ్యాపారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని తెలియ చేసారు.ఇట్టి కార్యక్రమం లో మేనేజర్ అంజయ్య శానిటేషన్ ఎస్ ఐ హనుమాన్ ప్రసాద్ టిఎంసీ కవిత ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ రేణు కుమార్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ దనంత్ ఆర్పి లు మొదలైన వారు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన సొసైటీ డైరెక్టర్

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం పిఏసిఎస్ డైరెక్టర్ పిసోడి వెంకటేష్ శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.లక్ష్మీనగరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు రావూలపల్లి రాంప్రసాద్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు మానే రామకృష్ణ అద్వర్యం లో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈనియోజక వొర్గంలో ఈప్రభుత్వం వొచ్చి రెండేండ్లు కావొస్తున్న ఎటువంటి అభివృద్ధి కి నోచుకోలేదని అభివృద్ధి జరగక పొగ అప్పుడు జరిగిన అభివృద్ధి విద్వాంసమవుతున్న ఈ పాలకులు పట్టించుకోవటం లేదని రోడ్లు ద్వమసమైన ప్వటికి పట్టించుకున్న పాపాన పోలేదని ఈనియోజక వర్గంలో ప్రధాన రహదారులు అన్ని ఇసుకళారీలు అధిక లోడుతో తిరగటం వలన ప్రధాన రహదారులు అన్ని ద్వంసమై ప్రజా రవాణ అంత అతలాకుతలం అవోతున్న సోద్యం చూస్తున్నారే గాని కనీసం మరమ్మత్తులు కూడా చేసే ఆలోచన చేయటం లేదని ప్రభుత్వాన్ని పాలకుల విధానాన్ని దుయ్యబట్టారు ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కో కన్వీనర్ కణితి రాముడు. ఎండి. జానిపాషా, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ, పార్టీ సొసైటీ డైరెక్టర్ లు కాలవ పూర్ణయ్య,బొల్లి వెంకట్రావు, పార్టీ సీనియర్ నాయకులు అపక వీర్రాజు, తునికి కామేష్,దామెర్ల శ్రీనివాసరావు, జిలకర గంగరాజు,సోడే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# సుధాకర్ రెడ్డి కి చౌటుప్పల్ సిపిఎం పార్టీ ఘన నివాళులు

ఎండి పాషా జిల్లా కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ నల్లగొండ మాజీ ఎంపీ, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కి చౌటుప్పల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల అర్పించి సిపిఎం పార్టీ సభ్యులు జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి 1942లో పుట్టి కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తూ పేద ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు చేసి పోరాడి సాధించిన గొప్ప వ్యక్తిని అన్నారు.రెండుసార్లు ఎంపీగా ఎన్నికై జిల్లాలోని అనేక ప్రజా సమస్యల సాధనకై పోరాడిన వ్యక్తిని కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సిపిఎం పార్టీ నుండి సీతారాం ఏచూరి సిపిఐ పార్టీ నుండి సురవరం సుధాకర్ రెడ్డి జాతీయ నాయకత్వ స్థానంలో నిలిచి తెలుగువారి గౌరవాన్ని నిలబెట్టారని కొనియాడారు. కమ్యూనిస్టులుగా పుట్టి, కమ్యూనిస్టులుగా మరణించడం అంటే మహాత్ములుగా మరణించడమే అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, నాయకులు దోనూరు నర్సిరెడ్డి, బండారు నరసింహ, బత్తుల దాసు, బాతురాజు దశరథ, పర్ని ధర్మారెడ్డి,భావండ్లపల్లి స్వామి, గుణముని ఐలయ్య, చికూరు ఈ దయ, సిలివేరు జంగయ్య, చింతకింది పాండు, మోగుదాల రాములు, బోయ యాదయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# శాస్త్రీయ విద్యా విధానంపై ఉధృతమైనఉద్యమాలను నిర్మించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల మహాసభను జూనియర్ కాలేజిలో నిర్వహించడం జరిగినది. టేకులపల్లి మండల నాయకులు ఎ లోకేష్.అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా జిల్లా కార్యదర్శి జె. గణేష్. పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థ పై మూకుముడిగా దాడి చేస్తున్నాయని, సామాజిక అంశమైన విద్యను వ్యాపార సరుకుగా మారుస్తున్నాయని, ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ప్రైవేటు యూనివర్సిటీలను రాష్ట్రంలో ప్రవేశ పెడుతూ, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తున్నారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ దెబ్బ తినడం మూలాన పేద విద్యార్థులకు విద్య దూరం అవుతుందని కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు ర్యాంకుల వెంట విద్యార్థులను పరుగులు పెట్టించి మానసిక వత్తిడికి గురి చేస్తు వారిని బలి తీసుకుంటున్నాయని, ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఎన్నిసార్లు సమస్యలు విన్నవించిన ప్రభుత్వం స్పందించే దగ్గర లేదని, కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ఒకే మతానికి కొమ్ముకాసే విధంగా విద్యా వ్యవస్థను తయారు చేస్తున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యారంగంలోని సమస్యలపై పాలక ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.ఈ సభలో ప్రసంగించగా నాయకులు ఎ.లోకేష్ బి. ప్రశాంత్. రాజేశ్వరి ఉష. దీపిక.సాయి కిరణ్.ఎం. ఉపేందర్ తిలక్ ఆనంద్.పాల్గొన్నారు.









# ఘనంగా బి ఎస్ రాములు జన్మదినం వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన బి.సి యువజన సంఘం రాష్ట్ర నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్ ), కోరుట్ల తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి నిరంతరం కృషి చేసిన మహనీయులు బి ఎస్ రాములు అని బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు. శనివారం రోజున జగిత్యాల పట్టణము లోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పి జీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బి సి కమిషన్ మొట్ట మొదటి చైర్మన్ బి ఎస్ రాములు జన్మదినం పురస్కరించుకొని బి సి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గోపికృష్ణ మాట్లాడుతూ రాములు సర్ జన్మదినం లో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తూ రాములు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, బి సి ల స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ల సాధనకై తమ వంతుగా కృషి చేయాలని వారిని ఈ సందర్భంగా కోరారు .ఇట్టి జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ , పి జీ కళాశాలల సంయుక్త ప్రిన్సిపాల్ అశోక్ బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ బి సి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కొత్త పెన్షన్ వద్దు పాత పెన్షన్ అమలు చేయండి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి టీపీయుయస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యోగం సంఘాల నాయకులు కొత్త పెన్షన్ వద్దు పాత పెన్షన్ అమలు చేయండని వినతి పత్రం అందజేశారు.ఉపాధ్యాయులు, ఉద్యోగుల కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరినారు. అదేవిధంగా 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు,ఉద్యోగులకు అన్యాయంగా అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయుయస్ డిమాండ్ చేస్తోంది.టీపీయస్ నాయకులు మాట్లాడుతూ, “2004 ఆగస్టు 23న వెలువడిన చీకటి జీవో నం. 28 ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలులోకి వచ్చిన కొత్త పెన్షన్ విధానం ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల తీవ్ర అన్యాయం 2023 డిసెంబర్ ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజులలోపే సీపీస్ రద్దు చేస్తామని చెప్పిన వాగ్దానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి రవికుమార్,ఇతర సిపిఎస్ ఉద్యోగులు రవీందర్,ఆర్ఐ,స్వప్న, అనిత,లక్ష్మయ్య,సాయిలు, శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.




# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు శనివారం రోజున జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించబడినవి. చంద్రుడి దక్షిణ ధ్రువం దగ్గర ఆగస్టు 23, 2023 న చంద్రయాన్ -3 విక్రమ్ ల్యాండర్ ను దింపిన ఘనత భారతదేశానికి దక్కింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రాకెట్ల నమూనాలను మరియు విక్రం ల్యాండర్ నమూనాలను తయారుచేసి వాటి పనితీరును చక్కగా ప్రదర్శించి అందరికీ వివరించారు సోలార్ సిస్టం ను కూడా ప్రదర్శించారుఆస్ట్రోనాట్స్ వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అలరించారు. అదేవిధంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకొని. విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని మరియు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కలుగుతుందని, భారత కీర్తి ప్రతిష్టలు తెలియవస్తాయని పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి విద్యార్థుల ప్రతిభను కొనియాడారు వారికి సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ప్రశంసించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మామిడిగూడెం ఆదివాసులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండలం సర్వేనెంబర్ 62,65 భూములు ప్రజలకు పంచాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పిఓ కి వినతి చర్ల మండలం మావిడిగూడని చెందిన 50 కుటుంబాలు 1995 నుంచి సర్వేనెంబర్ 62 65 లో సాగులో ఉన్నారు ఈ మధ్యకాలంలో దుమ్ముగూడెం కు చెందిన ఫారెస్ట్ వారు అక్రమంగా భూమి లోకి వచ్చి ఆదివాసులను బెదిరించి పంటలు పీకినట్టుగా మొక్కలు తీసేసినట్టుగా కేసులు నమోదు చేశారు తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆ భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చర్ల వచ్చిన పిఓ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూలి చర్ల మండలంలో ఆదివాసి ప్రజలకు హక్కులు ఉన్న భూమిలోకి పోయే పరిస్థితిని ఫారెస్ట్ వారు కల్పించడం లేదని సాగులో ఉన్న భూములను గుంజుకొని అమాయకులైన ఆదివాసులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. గతంలో కూడా ఫారెస్ట్ వారికి గుర్తు చేశాం అయినా మామిడిగూడెం కూడా చెందిన తొమ్మిది మంది మహిళలని అరెస్టు చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసి ఒకరిని వదిలిపెట్టి ఇంకొక ఎటుపోయారో తెలవని పరిస్థితిలో ఉన్నదని ఆచూకీ దొరకడం లేదని వారు పిఓ కి గుర్తు చేశారు తక్షణమే ఆ మహిళ ఆచూకీ తెలపాలని సర్వేనెంబర్ 62 65 భూములు ఆదివాసి ప్రజలకు పంచాలని 1/70 యాక్టు ఏజెన్సీ చట్ట ప్రకారం ఇక్కడ ఆదివాసులని అధికారులు గానీ నియమించాలని ఇక్కడ ఫారెస్ట్ వారు సామాజిక వర్గాల తోటి అధికారం చాలా ఇస్తున్నారని ఇది మానుకోవాలని వారన్నారు ఏ సామాజిక వర్గమైన పేద ప్రజలకు న్యాయం చేసేటట్టుగా చట్టాలకు అనుకూలంగా లోబడి పని చేయాలని వారు గుర్తు చేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఇంకో మహిళ ఆచూకీ వెల్లడించాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా తెలియజేస్తున్నాం. అనంతరం పిఓ గారు ఈ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని ఫారెస్ట్ వారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ తెల్లం పెంటమ్మ .కొమరం సమ్మయ్య.చల్లం శ్రీను.శ్యామల అరుణ.తెల్లం వెంకటరమణ.కొమరం రామక్క.తదితరులు పాల్గొన్నారు.

# గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా మాత అమ్మవారికి 108 నైవేద్యాలు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా రాత్రి అమ్మవారికి 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చివరి శ్రావణమాసం శుక్రవారం రోజున మహిళలకు అతి పవిత్రమైన రోజు కాబట్టి మహిళలందరూ 108 నైవేద్యాలతో అమ్మవారికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా



ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారని వారు తెలిపారు.ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు అన్నారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ:- తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని వారు అన్నారు.శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్ కి ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వడ్డేపల్లి శ్రీనివాస్ ను భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ మాజీ అధ్యక్షులు చిరుమళ్ళ ధనుంజయ్ నాయకులు చెట్పెల్లి ఓం ప్రకాష్ ఉరుమళ్ళ బ్రహ్మం కంఠం ఉదయ్ గుగ్గిల అశోక్ బీజేవైఎం నాయకులు దమ్మ సంతోష్ తోట నరేష్ మరియు మండల నాయకులు పంచర్ విజయ్ తోట లింగారెడ్డి సీనియర్ నాయకులు తునికి భాస్కర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 23) రైతులు తమ పంటల్లో నానో యూరియాను వాడటం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాపన్నపేట మండలంలోని అన్నారం గ్రామంలో బండారు ప్రభాకర్ పొలంలో వరి పంటపై నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి నాగమాధురి మాట్లాడుతూ, నానో యూరియా ఒక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ద్రవరూప ఎరువు అని చెప్పారు. సాంప్రదాయ గుళికల రూపంలో ఉన్న యూరియాతో పోలిస్తే, నానో యూరియా ధర తక్కువగా ఉండటమే కాకుండా, పనితీరు కూడా చాలా రెట్లు ఎక్కువ ఉంటుందని ఆయన వివరించారు.నానో యూరియాతో కలిగే ప్రయోజనాలు:తక్కువ ఖర్చు, అధిక దిగుబడి: నానో యూరియా ధర కేవలం రూ. 225 మాత్రమే. ఒక ఎకరానికి 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుంది, ఇది ఒక బస్తా సాంప్రదాయ యూరియాకు సమానం. దీనితో రైతులకు ఎరువుల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. ఎక్కువ సామర్థ్యం: సాంప్రదాయ యూరియాను వెదజల్లినప్పుడు, అది నీటిలో కరిగి, గాలిలో ఆవిరి రూపంలో వృథా అవుతుంది. దీనివల్ల మొక్కలకు కేవలం 30-40 శాతం ఎరువు మాత్రమే



అందుతుంది. అయితే, నానో యూరియాను పిచికారీ చేయడం వల్ల, అది నేరుగా పత్రరంధ్రాల ద్వారా మొక్కలోకి వెళ్లి 90 శాతం వరకు సమర్థవంతంగా పనిచేస్తుంది.పర్యావరణానికి మేలు: సాంప్రదాయ యూరియా మోతాదుకు మించి వాడటం వల్ల భూమి కాలుష్యం అవుతుంది. నానో యూరియా వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది.సులభంగా వాడటం: 500 మిల్లీలీటర్ల నానో యూరియా ప్లాస్టిక్ బాటిల్‌ను పొలానికి సులభంగా తీసుకెళ్లవచ్చు. దీనిని ఇతర పురుగు మందులతో కలిపి కూడా పిచికారీ చేయవచ్చు.రైతులు తమ పంట కాలంలో తప్పనిసరిగా నానో యూరియాను వాడాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జనార్ధన, రజిత ఇతర రైతులు గఫ్ఫార్,శంకర్, ఇమ్మానుయేల్,సంతోష్, యాదగిరి, రాజు, ఇస్మాయిల్,మల్లేశం, పాల్గొన్నారు.







## ఇస్తరాకుల మిషన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రీతిక్ జైన్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య ): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్వీడ్ గ్రామంలో సయోధ్య ఫౌండేషన్ నుంచి చెంచు కుటుంబాలకు ఇస్తరాకుల మిషన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రీతిక్ జైన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెంచు కుటుంబాలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలి అన్నారు.ఈ కార్యక్రమంలోడీసీ సూపర్ దీక్షలు, డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్,తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి,ఎంపిడిఓ రామకృష్ణ నాయక్,డిటిడబ్ల్యు కమలాకర్ రెడ్డి,సయోధ్య ఇన్చార్జి మృదుల,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,గోపాల్,కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలందరూ స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి

చిక్కీ యూనిట్ ను సందర్శించిన ఐటీడీఏ అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మహిళలందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండి స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకొని పదిమందికి ఉపాధి కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న మహిళలకు వారు తయారు చేసే పల్లి పట్టిని ప్యాకింగ్ డిజైనింగ్ రూపొందించి చూపరులకు ఆకర్షించే విధంగా వెసులుబాటు కల్పించడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు ఐ టి సి సంస్థ అధికారులు మరియు ఐటీడీఏ అధికారులు దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలోని గిరిజన చిక్కి యూనిట్ ను పరిశీలించి, పల్లి పట్టి తయారు చేసే విధానాన్ని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పట్టునే ఖాళీగా ఉండే గిరిజన మహిళలు



ఏడుగురు 24 లక్షల సబ్సిడీతో 40 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసుకున్న గిరిజన చిక్కి యూనిట్ను మహిళలందరూ సమన్వయంతో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుగాని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. మహిళలు తయారు చేసిన పల్లి పట్టిని చూపరులకు ఆకర్షించే విధంగా చక్కటి డిజైనింగ్ చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి ఐటిసి వారి సౌజన్యంతో మంచి డిజైనింగ్ రూపొందించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ముడి సరుకులు సొంతంగా తామే కొనుగోలు చేసుకుని నాణ్యత గల పల్లి పట్టిని తయారుచేసి డిజైన్ గా ప్యాకింగ్ చేసి సరసమైన ధరలకు అమ్ముకోవాలని అన్నారు. మహిళలందరూ కలిసికట్టుగా ఉండి ఐటిసి మరియు ఐటీడీఏ సహకారంతో మహిళలు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి మీరు తయారు చేసే వస్తువుల విషయంలో నాణ్యత పాటించి మంచి డిజైనింగ్ రూపొందించుకొని చిన్న తరహా పరిశ్రమను లాభాల బాటలో నడిచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ సంస్థ మేనేజర్ చెంగల్ రావు, ప్యాకింగ్ డిజైనింగ్ కోఆర్డినేటర్ బేగ్ మరియు రామ్ కుమార్, యూనిట్ మహిళలు అర్చన, గంగ , నర్సిరత్నం, రాజమ్మ, నాగేశ్వరరావు, కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 24 ఆగస్టు 2025

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం స్థానిక ఆఫీసులో భాషెట్టి శోభ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య హాజరై మాట్లాడారు, బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై హింస దాడులు హత్యలు అత్యాచారాలు రోజురోజుకి పెరిగిపోయాయి అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో విఫలమయ్యాయి అన్నారు సమాజంలో మహిళలను వంటింటికే పరిమితం చేయాలని మహిళా వివక్షత కలిగిన ప్రభుత్వం కేంద్రంలో ఉందన్నారు భారత రాజ్యాంగం కాదు మనువాదాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందన్నారు కాబట్టి మహిళలపై బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారం జరిగిన మహిళల్ని బిజెపి మంత్రులు కించపరుస్తూ మహిళల్ని బాధ్యుల్ని చేస్తూ స్థాయి మరచి మాట్లాడుతున్నారన్నారు మహిళలని వివస్త్రను చేసి ఊరేగిస్తూ దోషుల పక్షాన నిలబడి వారికి సపోర్ట్ చేస్తూ ఊరోగింపులు చేస్తుందన్నారు రాష్ట్రంలో చిన్నారులపై హత్యలు పెరిగిపోయాయని స్కూలుకు పోయే పిల్లలు యువకులు క్రైమ్ వెబ్ సిరీస్ చూసి హింసకు పాల్పడుతున్నారు అందులో భాగమే కూకట్పల్లిలోని బాలిక సహస్రను హత్య చేయడం బాధాకరమన్నారు మహిళల పై చిన్నారులపై దాడులకు హత్యలకు అత్యాచారాలకు కారణమైన వెబ్ సిరీస్ బ్యాన్ చేయాలని ఏరులై పారుతున్న యువతను నిర్వీర్యం చేసే గంజాయి మద్యాన్ని నియంత్రించాలని మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, సమావేశంలో మండల కార్యదర్శి మానేపల్లి నిర్మల, రాళ్ల బండి కావ్య, కొమ్ము శిరీష, సుంచు కవిత పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు...

# రోడ్లను వెంటనే మరమత్తు చేపట్టాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం శనివారం రోజున కేసిరెడ్డిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇమ్మడి అంకారెడ్డి కిరాణం షాప్ నుండి వయా బస్టాండు పాల సెంటర్ వరకు వర్షానికి రోడ్డు గుంతలమయం అయిందని ఆ బురద గుంతలలో ద్విచక్ర వాహనాలు గాని జనగామ నుండి వచ్చే ఆర్టీసీ బస్సు కు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిన ఉందని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు బలరాములు అన్నారు కేసిరెడ్డిపల్లి గ్రామంలో రోడ్లు అధ్వానంగా మారి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో గాని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోడ్లమీద బురద ఏర్పడడం వల్ల క్రిమి కీటకాలు దోమలు వలన ప్రజలురోగాల బారిన పడుకున్నారని అన్నారు వెంటనే కేశిరెడ్డి పల్లె గ్రామంలోని జనగామ నుండి కేసిరెడ్డిపల్లి మీదుగా బోనకొల్లురు మీదుగా వెళ్లే రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇమ్మడి బుచ్చిరెడ్డి ,జైపాల్ రెడ్డి ,నర్రా రాజిరెడ్డి, ఉమ్మడి గాల్ రెడ్డి ,గూడెం లక్ష్మణ్ వేదపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం బచ్చన్నపేట మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ బచ్చన్నపేట పేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక ఉన్నత చదువుల కొరకు విద్యార్థులు జిల్లా సెంటర్ కు వెళ్లి చదువుకుంటున్నారు సమయానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించుకోవడం సిగ్గుచేటు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు స్కాలర్షిప్లు రాక రాష్ట్రంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పుట్టగొడుగుల్లో పుట్టుకొస్తున్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని ముందుకు సాగిస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అరవింద్, అఖిల్ ,శ్రీధర్ ,కమల్, రాకేష్, అరవింద్ ,సతీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఖజానా కేసులో మరో ఇద్దరు ఇంటర్ స్టేట్ దొంగలు అరెస్ట్




శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 23 (ప్రతినిది) : చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లో దారుణ దోపిడీకి పాల్పడిన ఇంటర్ స్టేట్ దొంగల గ్యాంగ్ సభ్యులను సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. 12 ఆగస్టు 2025న ఆరుగురు గుర్తు తెలియని నిందితులు ఖజానా జ్యువెలర్స్‌లోకి దూసుకెళ్లి, డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపి ఆయనను గాయపరిచారు. అనంతరం సుమారు 10 కిలోల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో మరో ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రిన్స్‌కుమార్ భారతి, రోహిత్‌కుమార్ రజాక్‌లను గుజరాత్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఖజానా జ్యువెల్లర్స్ డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపింది. రోహిత్‌కుమార్ రజాక్‌గా గుర్తించారు. ఈ ఇద్దరితో కలిపి ఈ కేసులో ఇప్పటివరకు ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు తెలిపారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్ట్ 23 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని శాయంపేట సీఐ రంజిత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. విగ్రహాల పరిమాణం ప్రభుత్వం నిర్ణయించిన పరిమితిలోనే ఉండాలని, శబ్ధపరికరాలు సమయానికి మించి వినియోగించరాదని అన్నారు. విద్యుత్ కనెక్షన్లు భద్రతా ప్రమాణాలతో ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని, రసాయనాలు కలిగిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద అగ్నిమాపక పరికరాలు ఉండాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి శాంతియుత, వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి. ఇది మనందరి బాధ్యత” సీఐ రంజిత్ రావు స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే గాంధీని కలిసిన టిఎన్జీఓస్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు



శేరిలింగంపల్లి,ప్రతినిధి, ఆగస్ట్ (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టిఎన్జీఓస్ రంగారెడ్డి కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, %చీ+జూ%'%వా% రంగారెడ్డి కాలనీ అధ్యక్షులు ధర్మారెడ్డి, సెక్రెటరీ సత్యనారాయణ రెడ్డి, కమిటీ మెంబర్లు రామచంద్ర, శాంత, రమాదేవి, గోపాల్, విశ్వనాథ్, కరుణాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.